నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
శనివారం 08 మార్చి 2025 : పేజీలు 8

# కుందూలో తగ్గిన నీటి ప్రవాహం

## కెసి ప్రధాన కాలువకు 286 క్యూసెక్కులు



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** ఈ ప్రాంతంలో జీవనదిగా పిలవబడే కుందూ నదిలో నీటి ప్రవాహం తగ్గిపోయింది పైతట్టు ప్రాంతాల నుంచి వచ్చే నీరు తగ్గిపోవడంతో కడప జిల్లా సరిహద్దులోని రాజోలి ఆనకట్ట నుండి 100 క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉంది ప్రస్తుతం నదిలో జాలుగా నీరు ప్రవహిస్తోంది ఈఏడాది జనవరి నెల ఆఖరివరకు సుమారుగా 3,000 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉండగా వంద క్యూసెక్కుల నీటి ప్రవాహానికి పరిమితమైంది. ఆ నీటి విడుదల కూడా పశువుల దాహార్తి బోర్లలో నీరు ఇంకిపోకుండా నీటిని విడుదల చేస్తున్నామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు కెసీ ప్రధాన కాలువకు 286 క్యూసెక్కులు చాపాడు కెసికా లవకు 42 క్యూసెక్కులు రాజోలి ఆనకట్ట నుండి నీటిని విడుదల చేస్తున్నారు సాగైనా పత్తి పసువు నువ్వులు,కొర్ర తది తర పంటలకు సాగునీరు అందిస్తున్నారు. అయితే కుందూపరివాక ప్రాంత రైతులు నదిలో నీటి మిగతా 3పేజీలో



# రంగన్న మృతిపై.. వివాదం

**ఎస్పీకి ఫిర్యాదు చేసిన రంగన్న భార్య సుశీలమ్మ**
**విచారణకు ఆదేశించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**
**సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లిన పులివెందుల టీడీపీ నేతలు**

**కడప బ్యూరో, మేజర్ న్యూస్:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక సాక్షిగా ఉన్న వాచ్మెన్ రంగన్న మృతి వివాదాస్పదంగా మారింది. రంగన్న మరణంపై భార్య సుశీలమ్మ పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆ మేరకు ఎస్పీ అశోక్ కుమార్ కు వినతి పత్రం సమర్పించింది. దీనిపై స్పందించిన ఎస్పీ వెంటనే విచారణకు ఆదేశించి ప్రత్యేక అధికారిని నియమించారు. రంగన్న మృతిపై పులివెందుల టీడీపీ నాయకులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ సీఎం చంద్రబాబుకు దృష్టికి తీసుకెళ్లారు. మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ప్రధాన సాక్షి, వాచ్ మాన్ గా పనిచేసిన రంగయ్య మృతి వివాదాస్పదంగా మారింది. ఆయన మరణం పై భార్య సుశీలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. రంగయ్య అస్వస్థతతో చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం రిమ్స్‌లో మరణించడం జరిగిందని, బుధవారం మధ్యాహ్నం పులివెందుల ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లడం జరిగిందని, అక్కడి నుండి రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ మీడియాకు తెలిపారు. వాచ్ మెన్ రంగయ్య మృతిపై ఆయన భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశామని ఎస్.పి తెలిపారు. వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ప్రధాన సాక్షి మరణించడం హై ప్రొఫెషనల్ మర్డర్‌గా మేము భావిస్తున్నాము. రంగయ్య మరణం వెనుక ఎవరి ప్రమేయం ఉంది..ఈ అనుమానాన్ని అన్ని కోణాల్లో దర్యాప్తు చేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నామని జిల్లా ఎస్.పి పేర్కొన్నారు. దీంట్లో భాగంగా 2014 సం. నుండి 2024 మధ్య హత్య కేసులోని 6 మంది ప్రధానమైన సాక్షులు చనిపోవడం జరిగింది. 2019 లో శ్రీనివాస రెడ్డి, శంకర్ రెడ్డి, 2022 లో గంగాధర రెడ్డి, 2024 సెప్టెంబర్ లో వై.ఎస్ అభిషేక్ రెడ్డి, నారాయణ ఇప్పుడు రంగయ్య మరణించడం జరిగిందన్నారు. గతంలో వై.ఎస్.వివేకా మిగతా 2పేజీలో



మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సాక్షిగా ఉన్న రంగయ్య మృతిపై అనుమానాలున్నాయని మృతుడి భార్య ఫిర్యాదుపై దర్యాప్తు చేస్తున్నాం. త్వరలోనే వివరాలు తేలుస్తాం.




# రేషన్ బియ్యంలో ఆధిపత్య పోరు..!



- ◆మైదుకూరు కింగ్ బద్వేల్ టచ్ చేయకూడదు
- ◆బద్వేల్ సోదరులకు మైదుకూరు లో నోఎంట్రీ
- ◆హద్దులు దాటితే ఒకరిపై ఒకరు ఫిర్యాదులు
- ◆అధికారులు - దళారుల మధ్యవర్తిత్వం
- ◆మరోవైపు లెవీ పేరుతో దగా..

**కడప బ్యూరో, మేజర్‌న్యూస్ :**

జిల్లాలోని పేద మధ్యతరగతి ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఉచిత బియ్యం పూర్తిగా పక్కదారి పడుతున్నాయి. కిలో రూ.43 వరకు ఖర్చు చేసి ప్రభుత్వం పేదలకు రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తోంది. అయితే కొంతమంది వ్యాపారులు, దళారులు రంగంలోకి దిగి పేదల బియ్యాన్ని బొక్కేస్తున్నారు. కార్డుదారులకు కిలో రూ.10 నుంచి 15 వరకు చెల్లిస్తూ బియ్యాన్ని సేకరిస్తున్నారు. పేదల ఇంటి వద్దకే రేషన్ బియ్యం సరఫరా చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఏండీయూ వాహనాలను ఏర్పాటు చేసింది. వీటి ఏర్పాటు తర్వాత రేషన్ బ్లాక్ మార్కెట్ మరింత పెరిగింది. వ్యాపారులు ఏండీయూ వాహనాల నిర్వాహకులను తమకు అనుకూలంగా మలుచుకుని బియ్యాన్ని సేకరిస్తున్నారు. పేదలకు బియ్యం ఇవ్వకుండానే కార్డుదారులకు చిల్లర ముట్ట చెప్పి రేషన్ ను అక్రమంగా తరలిస్తున్నారు. ఇలా మైదుకూరు కేంద్రంగా నియోజకవర్గం లోని అన్ని మండలాలతోపాటు జమ్మలమడుగు, ప్రొద్దుటూరు నియోజక వర్గాల నుంచి మిగతా 2పేజీలో

పేదల కడుపు కొట్టి రేషన్ బియ్యాన్ని పంది కొక్కుల్లా తింటూ అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్న రేషన్ మాఫియాకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ ను తక్కువ ధరకు కొనుగోలు చేసి రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు తమకు అనుకూలంగా మలుచుకుని ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. లెవీ సేకరణ పేరుతో ప్రభుత్వాన్ని దగా చేస్తున్నారు. జిల్లాలోని మైదుకూరు, బద్వేల్ ప్రాంతాలను రేషన్ మాఫియా తమ అడ్డాలుగా మలుచుకుంది. ఒకరి సరిహద్దులోకి మరొకరు ప్రవేశించకుండా హద్దులు ఏర్పాటు చేసుకున్నారు. హద్దు దాటితే ఇరువురి మధ్య తగాదాలు - అధికారులకు లీకేజీలు. మైదుకూరు రేషన్ మాఫియా నిర్వాహకుడు బద్వేలు టచ్ చేయకూడదు.. బద్వేల్ సోదరులు మైదుకూరులోకి ప్రవేశించకూడదు. ఇది రేషన్ మాఫియా నిబంధన. ఎవరి వ్యాపారం వారిది. ఇదంతా.. అధికారులకు తెలియని విషయం కాదు. బహిరంగ రహస్యమే. కానీ వారి మౌనం రేషన్ మాఫియా కు కొండంత అండగా మరిది.

# 35 లక్షల విలువగల ఎర్రచందనం స్వాధీనం



**ముగ్గురు స్మగ్లర్ల అరెస్ట్..**
**34 ఎర్రచందనం దుంగలు స్వాధీనం.**
**రెండు మోటారు సైకిళ్లు స్వాధీనం**

**బద్వేల్ మేజర్‌న్యూస్:** కడప జిల్లా బద్వేలు అటవీ ప్రాంతంలో అక్రమంగా రవాణాకు సిద్ధంగా ఉన్న 34 లక్షల విలువ చేసి ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు ఆర్ ఐ చిరంజీవులు కు చెందిన ఆర్ఎస్ఐ పి.నరేష్ శుక్రవారం మిగతా 2పేజీలో

# ప్రభుత్వ ఉపాధ్యాయుడు సస్పెండ్

**హెడ్మాస్టర్ నారాయణమ్మ పై వేటుకు రంగం సిద్ధం..**

**వేంపల్లి, మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఫిజిక్స్ ఉపాధ్యాయులు గురునాథరెడ్డిని సస్పెండ్ చేసినట్లు డీఈవో షంసుద్దీన్ తెలిపారు. శుక్రవారం జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఫిజిక్స్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న అంజలీదేవి పై దాడికి పాల్పడడంతో గురునాథ్ రెడ్డిని సస్పెండ్ చేసినట్లు డీఈవో తెలిపారు. గత కొంతకాలంగా ఉపాధ్యాయులకు ఉన్న సమస్యను హెడ్మాస్టర్ నారాయణమ్మ దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోకపోవడం కూడా ఒక కారణమన్నారు తల్లి స్థానంలో ఉన్న హెడ్మాస్టర్ కళ్ళ ఎదుట దాడి ఘటన జరిగిన ఆమె కనీసం సద్ది చెప్పే ప్రయత్నం చేయకపోవడం కూడా ఓ కారణమన్నారు. పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపా ధ్యాయులు స్థానిక పోలీస్ స్టేషన్లో కూడా మిగతా 2పేజీలో

# రేషన్ మాఫియాలో ఆధిపత్య పోరు!

(మొదటి పేజీ తరువాయి)

కూడా బియ్యాన్ని సేకరించి మైదుకూరులోని గోడౌన్లకు తరలిస్తున్నారు. ఈ తరలింపు వెనక ఎవరు ఉన్నారు అనేది బహిరంగ రహస్యమే. అధికారులు మొదలు.. రేషన్ కార్డుదారుల వరకు అక్రమంగా బియ్యాన్ని ఎవరు సేకరిస్తున్నారు?.. అవి ఎక్కడికి చేరుతున్నాయి?.. ఏ రూట్ లో ఎక్కడికి తరలిస్తారు?.. అనే విషయాలు స్పష్టంగా తెలుసు. ఎవరికి ఎంత వాటా ఇవ్వాలి?.. ఏ అధికారికి ఎంత ముట్ట చెప్పాలి?.. అధికారులు ఎప్పుడు దాడులు నిర్వహిస్తారు?.. వంటి విషయాలన్ని మైదుకూరు వ్యవహారాన్ని చక్కబట్టే వ్యక్తులకు స్పష్టంగా తెలుసు. కొంతమంది అధికారులు, నేతలు, దళారులు రేషన్ మాఫియా నిర్వాహకులకు అండగా నిలుస్తున్నారు. ఫలితంగా రేషన్ మాఫియా రోజు రోజుకు రెచ్చిపోతుంది. గతంలో మైదుకూరులో నిల్వచేసి అక్కడ నుంచి వివిధ మార్గాల ద్వారా బళ్లారికి తరలించేవారు. 100 కిలోమీటర్ల మేర ప్రయాణించే క్రమంలో ఇబ్బందులు ఎదురయ్యేవి. కానీ ప్రస్తుతం సులువుగా కృష్ణపట్నం పోర్టుకు తరలించి రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్నారు. ఒకవేళ అక్రమంగా తరలించే సందర్భంలో బియ్యం లారీలు పట్టుపడితే గతంలో పౌరసరఫరాల శాఖ గోడౌన్లకు, స్టాక్ పాయింట్లకు తరలించేవారు. వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకునేది. కానీ ప్రస్తుతం పట్టుబడిన బియ్యంలో కొన్ని సేకరించి పరీక్షలకు పంపుతున్నారు. దీన్ని అవకాశంగా చేసుకున్న రేషన్ మాఫియా అవినీతి అధికారులకు తాయిలాలు మొట్టచెప్పి పట్టుబడినవి రేషన్ బియ్యం కాదని నివేదిక వచ్చేలా చక్రం తిప్పుతున్నారు. అందుకు కారణం కూడా లేకపోలేదు. పేదల నుంచి సేకరించిన బియ్యాన్ని రెండు మూడు పర్యాయాలు మిల్లింగ్, పాలీష్ చేసి సన్న బియ్యం గా మారుస్తున్నారు. ఆ తర్వాత వివిధ రకాల బ్రాండ్ల పేరుతో ప్యాకింగ్ చేసి తరలిస్తున్నారు. వాస్తవానికి రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా లెవీ సేకరించుకునే వెసులుబాటు వ్యాపారులకు ఉంది. దీన్ని అనుకూలంగా మలుచుకుని ఎక్కడో ఒకచోట లెవీ బియ్యాన్ని సేకరించినట్లు రికార్డుల్లో చూపి వాటి మాటన పేదల బియ్యాన్ని దర్జాగా తరలిస్తున్నారు. లెవీ పేరుతో ప్రభుత్వాన్ని బురడీ కొట్టిస్తున్నారు. ఈ క్రమంలో మైదుకూరు కేంద్రంగా ఓ వ్యాపారి చక్రం తిప్పుతున్నారు. రేషన్ బియ్యాన్ని సేకరిస్తూ లెవీ బియ్యం పేరుతో మాయ చేసి పబ్బం గడుపుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గోడౌన్లు, రైస్ మిల్లుల వైపు అధికారులు ఎవరూ తొంగి చూడకుండా ముందస్తు మడుగులు ముట్ట చెబుతూ వ్యవహారాన్ని చక్కబెడుతున్నారు. జిల్లాలో రేషన్ మాఫియా పేరెత్తగానే ప్రతి ఒక్కరి నోట ఆయన పేరే వినిపిస్తుంది. అంతలా బియ్యం అక్రమ రవాణాలో ఆరితేరిపోయారు.

### ఆయన బాటలోనే బద్వేలు సోదరులు.

ఆయన బాటలోనే బద్వేల్ ని వేదిక చేసుకునేందుకు ఇరువురు సోదరుల తహతలాడుతున్నారు. మీరు కూడా ఇటీవల బద్వేల్ ప్రాంతంలో అన్ని మండలాల నుంచి రేషన్ బియ్యం సేకరిస్తున్నారు. బద్వేల్ పట్టణంలోని గోడౌనుకు తరలించడం అక్కడ నుంచి నెల్లూరు పోర్టుకు రవాణా చేస్తూ రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్నారు. ఇలా మైదుకూరు, బద్వేల్ కేంద్రాలలో రేషన్ దందా యదేచ్ఛగా సాగిపోతుంది. అయితే ఇటీవల వీరి మధ్య కొంత ఆదిపత్య పోరు ప్రారంభమైనట్టు సమాచారం. దాని ఫలితంగానే ఇటీవల అక్రమంగా తరలిపోతున్న బియ్యం సమాచారాన్ని అధికారులకు చేరవేస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే బద్వేల్ లో బియ్యం పట్టుబడినట్లు ఊహాగానాలు సాగుతున్నాయి. ఇలా ఒకరి అడ్డాలోకి మరొకరు ప్రవేశించడంతో వీరి మధ్య కీచులాట ప్రారంభమైంది. అయితే కొంతమంది దళారులు రంగ ప్రవేశం చేసి వ్యాపారంలో సర్దుకుపోవాలని ఇరువురికి సర్ది చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ఫలించినట్లు సమాచారం. ఎవరి వ్యాపారం వారు చేసుకునేలా ఒప్పందం కుదుర్చుకుని పేదల రేషన్ బొక్కేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు.

### ప్రభుత్వానికి ఫిర్యాదులు..

ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రేషన్ మాఫియా పై ఇటీవల ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. వాటిపై విచారణ జరిపించాలని జిల్లా అధికారులను ప్రభుత్వం ఆదేశించినట్లు తెలుస్తోంది. ఒకవైపు రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రేషన్ బియ్యం అక్రమ రవాణా పై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల కాకినాడలో జరిగిన వ్యవహారమే ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ. నేరుగా డిప్యూటీ సీఎం పవన్ కాకినాడ పోర్టులో తనిఖీ చేసి రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. ఏది ఏమైనప్పటికీ జిల్లాలో రేషన్ మాఫియాను అడ్డుకోవలసిన అవసరమే ఎంతైనా ఉంది.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడు సస్పెండ్

(మొదటి పేజీ తరువాయి)

గురునాథరెడ్డి పై ఫి ర్యాదు చేశారు. డీఈవో దృష్టికి ఉపాధ్యాయులు పలు సమస్యలను తీసుకువెళ్లారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరిస్తమ్మని డీఈఓ తెలిపారు.

## 35 లక్షల విలువ గల ఎర్రచందనం స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత అధికారులు టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు అక్రమంగా ఎర్రచందనాన్ని అరికట్టేదుకు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గ నిర్దేశకత్వంలో మేరకు ఆర్ ఐ చిరంజీవులు ఆర్ ఎస్ఐ పి.నరేష్ టీమ్ గురువారం నుంచి బద్వేలు అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టామని, సి.రామాపురం రవి ఆ ప్రాంతం సమీపంలో ఎద్దులబోడు వద్ద రెండు మోటారు సైకిళ్లపై ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించారని, దుండగులు టాస్క్ ఫోర్స్ పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారన్నారు. వెంటనే టాస్క్ ఫోర్స్ సిబ్బంది దుండగులను వెంబడించి పట్టుకొని విచారించి. ఆ చుట్టుపక్కల పరిసర ప్రాంతంలో పరిశీలించగా 34 లక్షల రూపాయల విలువ చేసే 34 ఎర్రచందనం దుంగలు లభించాయని అధికారులు తెలిపారు. పట్టుబడిన వారు కడప జిల్లాకు చెందిన వారిగా గుర్తించామన్నారు. అటవీ సిబ్బంది ముగ్గురు దుండగులను అదుపులోకి తీసుకున్నారు. వారికి సంబంధించిన మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు అనంతరం. దుంగలతో సహా స్మగ్లర్లను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. వీటి విలువ రూ. 35లక్షలు ఉంటుందని అంచనా వేశారు. ఈ కేసును ఎస్.ఐ. రఫీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఇందులో పలువురు అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళామణులకు ఎంపీపీ గంగాదేవి ఆదర్శం

### భర్త చల్లా వెంకట నారాయణ చొరవ తో గృహిణి నుంచి ఎంపీపీ వరకు
### - నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం - సొంత నిధులతో పలు సేవ కార్యక్రమాలు.





ఎంపీతో కలిసి కాలేజ్ ప్రారంభిస్తున్న చల్లా గంగాదేవి, మాజీ సీఎంతో చల్లా గంగ దేవి (ఫైల్ ఫోటో)

**వేముల మేజర్‌న్యూస్:** నేటి మహిళామణులకు వేముల మండ లాధ్యక్షురాలు చల్లా గంగాదేవి ఆదర్శంగా నిలుస్తోంది. విద్యాగంధం లేకపోయినా స్వశక్తితో ఉన్నత స్థాయికి చేరుకున్న వారిలో చల్లా గంగాదేవి కూడా ఒకరు. చిన్ననాటి నుంచి కష్టాలను గుర్తించిన ఆమె జీవితంలో ఆదర్శంగా నిలవాలన్న ఆశయం ఆమెలో బలపడింది, భర్త చల్లా వెంకట నారాయణ ప్రజాసేవ కి తోడు కాలం కలిసి రావడం , రాజకీయాల్లో ఆమెను ప్రోస్తహించండం తో సాధారణ గృహిణి నుంచి మండల అధ్యక్షురాలు వరకు ఎదిగిన తీరు నేటి సమాజం లో ఎందరో మహిళ మనులకు చల్లా గంగాదేవి ఆదర్శం. ఈ క్రమంలో భర్త ప్రజా సేవ ,సామాజిక సేవ,సొంత ఖర్చులతో అభివృద్ధి కి తోడు కాలం కలిసి రావడంతో మండల అధ్యక్ష పదవి ఆమెను వరించింది. ఈ క్రమంలో సామాజిక సేవలపై దృష్టి సారించారు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి , కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి చొరవ కి తోడు ఆమె వారిని ఆదర్శంగా చేసుకొని సేవల అందించడంలో సఫలీకృతులయ్యారు. పులివెందుల పట్టణ పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన కీ శే కునపురి పాలేటమ్మ ,గంగన్న దంపతుల మూడో కుమార్తె గంగాదేవికి వేముల మండలం వేముల గ్రామ పంచాయతీ పరిధిలోని బచ్చయ్యగారిపల్లికి చెందిన చల్లా వెంకటనారాయణతో వివాహమైంది. వివాహం అనంతరం వారి ఇరువరు గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కాలక్రమేణా చల్లా వెంకటనారాయణ వారి తండ్రి వేముల మాజీ సర్పంచ్ కీ శే చల్లా పెద్ద వెంకటయ్య అడుగు జాడల్లో నడుస్తూ, రాజకీయాలపై దృష్టి సారించారు వైయస్ కుటుంబ సభ్యుల ఆశయాలకు అనుగుణంగా వ్యవహరిస్తూ వచ్చారు. ఈ దశలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వేముల ఎంపీటీసీ అభ్యర్థిగా చల్లా గంగాదేవి విజయం సాధించారు. అనంతరం ఆమె ఎంపీపీ పదవి చేపట్టారు. ఆమె మాట్లాడుతూ మహిళలు కూడా అన్ని రంగాల్లో రాలించాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. యురేనియం ప్రాజెక్టు ప్రాంత ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం తనవంతు చిత్తశుద్ధితో కృషి చేశానన్నారు,సొంత నిధులతో పలు సేవ కార్యక్రమాలు చేపట్టాం అని,రాబోయే కాలంలో మరిన్ని కార్యక్రమాలు చేపడతాం అని,వేముల మండలం ను ఎంతో అభివృద్ధి చేశాం అని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిల కు తాను,తమ కుటుంబం రుణ పడి ఉంటుంది అని అన్నారు. చదువు లేదని ఉద్యోగం లేదని నిరాశ నిస్పృహాలతో బాధపడే మహిళా మణులకు వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి స్ఫూర్తి.







సొంత నిధులతో విద్యార్థులకు విద్య కిట్లు అందిస్తున్న ఎంపీపీ చల్లా గంగాదేవి, మాజీ సీఎంతో కలిసి సచివాలయాన్ని ప్రారంభిస్తున్న చల్లా గంగాదేవి(ఫైల్ ఫోటో) ఎంపీపీ చల్లా గంగా దేవి

# రంగన్న మృతిపై.. వివాదం

(మొదటి పేజీ తరువాయి)



హత్య కేసులో సాక్షులు మరణించినపుడు పోలీసు వల్ల, సి.బి.ఐ వల్ల చనిపోయారంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని, దీన్ని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని, దీని వెనుక ఎవరున్నారు.. ఎందుకిలా చేస్తున్నారు. ప్రధానమైన కేసును కప్పి పుచ్చే ప్రయత్నాలు ఏమైనా చేస్తున్నారా.. అనే అంశాలపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేయడం జరుగుతుందన్నారు. దర్యాప్తుకు ప్రత్యేకమైన బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్.పి తెలిపారు. కేసును శాస్త్రీయంగా, డాక్యుమెంట్‌లను క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందన్నారు. వివేకా హత్య కేసులో సాక్షులెవరికైనా తమ ప్రాణాలకు ముప్పు ఉందని భావిస్తే తమకు ఫిర్యాదు చేస్తే పరిశీలించి అవసరమైతే రక్షణ కల్పిస్తామని ఎస్.పి తెలిపారు.

### సీఎం చంద్రబాబు దృష్టికి..

రంగయ్య మృతి తో పాటు వివేకా హత్య కేసులో ఆరుగురు ప్రధాన సాక్షులు మృతి చెందిన విషయాన్ని పులివెందుల కు చెందిన టిడిపి నాయకులు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై సీఎం కూ ఆచరణ వ్యక్తం చేస్తూ విచారణ చేసి నిజాలు వెలికి తీయాలని జిల్లా అధికారులను ఆదేశించినట్లు సమాచారం. దీంతో రంగన్న మృతి పలు అనుమానాలకు తావిస్తూ వివాదాస్పదంగా మారింది.

## 12న వైవీయూ వ్యవస్థాపక కళాశాల దినోత్సవం

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయం వ్యవస్థాపక కళాశాల దినోత్సవం ఈనెల 12వ తేదీ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.రఘునాథరెడ్డి వెల్లడించారు. శుక్రవారం విభాగాధిపతులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నిర్వహణ ఏర్పాట్లపై చర్చించారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ 2,4 సెమిస్టర్ల పరీక్షల తేదీల నిర్ణయం, సిలబస్ ఏ మేరకు అయిందని విషయంపై హెచ్ఓడిలను అడిగి తెలుసుకున్నారు. మిగులు సిలబస్‌ను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.

# ఆశాలకు ఏఎన్ఎంగా పదోన్నతి కల్పించాలి

**ఆశాలకు వేతనాలు పెంచాలి-ఉద్యోగ భద్రత కల్పించాలి - ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ డిమాండ్**



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఏఎన్ఎం. జీఎన్ఎం పూర్తి చేసిన ఆశా కార్యకర్తలకు ఏఎన్ఎం ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్ జారీ చేసి ఏఎన్ఎంగా ప్రమోషన్ ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్ వెంకటసుబ్బయ్య, కడప జిల్లా అధ్యక్షులు గుంటి. వేణుగోపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం మంగళగిరిలోని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ రాష్ట్ర కమిషనర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించి కమిషనర్ పాండియన్ గారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏఎన్ఎం, జీఎన్ ఎం పూర్తి చేసి అర్హతకు తగిన ఉద్యోగం రాక ఆశా కార్యకర్తగా అతి తక్కువ వేతనాలకు పని చేస్తున్నారన్నారు. ఏఎన్ఎం పూర్తి చేసి వయో పరిమితి తీరిపోయినటువంటి ఆశా కార్యకర్తలు చాలామంది ఉన్నారని వారందరికీ వయోపరిమితితో సంబంధం లేకుండా ఏఎన్ఎంగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సెలవులు మంజూరు చేయాలని, రికార్డులు సరఫరా చేయాలని, డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యల పై కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని గత ప్రభుత్వంతో జరిపిన చర్చలలో చేసుకున్న ఒప్పందం జీవోలను ఏడాది అయినప్పటికీ ఆ జీవోలను విడుదల చేయలేదని తెలిపారు. ఆశాలు పనిఒత్తిడితో అనారోగ్యం పాలవుతున్నప్పటికీ సెలవులు ఇవ్వడం లేదని తక్షణం సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు టిఏ, డిఏలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, వితంతు పెన్షన్లు ఇవ్వాలని, రేషన్ కార్డులు, ఇల్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎం, జీఎన్ఎం చేసిన ఆశా కార్యకర్తలకు ఏఎన్ఎంగా పదవోన్నత కల్పించని ఎడల రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ కడప జిల్లా నాయకులు లోకేశ్వరి, రాణి, మల్లేశ్వరి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరంతరం శ్రమిస్తే గొప్పచిత్రాకారుల జాబితాలో మీరు ఒక చిత్రకారుడు అవుతారు

**దామెర్ల రామారావు జయంతి కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. రఘునాథ్ రెడ్డి**



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** చిత్రకారుడిగా రాణించాలనే తపన అణువణువునా నింపుకొని నిత్యము శ్రమిస్తే ప్రపంచ చిత్రకారుల జాబితాలో మీరు ఉంటారని యోగివేమన విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొట్టమొదటి చిత్రకారుడు దామెర్ల రామారావు జయంతి కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ ఫైన్ ఆర్ట్స్ శాఖ విభాగాధిపతి డాక్టర్ కోట మృత్యుంజయరావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు చిత్రపటానికి ప్రధాన ఆచార్యులు ఆచార్య ఎస్.రఘునాథ్ రెడ్డి, కోట మృత్యుంజయరావు అధ్యాపకులు విద్యార్థులు పూలమాలలు పుష్పాలు సమర్పించి, నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య రఘునాథరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వమే అసాధారణ పరిస్థితుల్లో చిత్రకారుడుగా దామెర్ల రామారావు రాణించారంటే ప్రస్తుత సాంకేతిక యుగంలో మీరు మరింత ఉన్నతమైన స్థితికి చేరుకోగలరన్నారు. విశ్వవిద్యాలయ విద్యార్థిగా కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చే చిత్రకారులుగా నిలవాలని ఉద్బోధించారు. సమాజాన్ని మేల్కొల్పే , వేరే లోకం లోకి తీసుకెళ్లే అద్భుత చిత్రాలను మీరు సృష్టించగలరంటూ ప్రేరణ నింపారు. చిత్రకారుడికి రచయిత తోడైతే అద్భుతాలు జరుగుతాయని, ఆ దిశగా ప్రయత్నాలు చేయాలన్నారు. ఫైన్ ఆర్ట్ శాక విభాగాధిపతి డాక్టర్ కోటామృత్యుంజయరావు మాట్లాడుతూ దామెర్ల రామారావు జీవిత చరిత్ర లోని ముఖ్య అంశాలను గుర్తుకు తెచ్చారు. మొట్టమొదట గ్రామీణ సన్నివేశాలను స్ఫురించే చిత్రాలను రామారావు గీశారన్నారు. ఆంధ్రప్రదేశ్ చిత్రకారులు గర్వించదగ్గ, ఆదర్శంగా తీసుకోవలసిన తెలుగు చిత్రకారుడు ఆయనని కీర్తించారు. అధ్యాపకులు అధ్యాపకులు సిహెచ్ వెంకటేష్, బి. చిన్నరాయుడు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కె. రెడ్డి శేఖర్ రెడ్డి బి. చిన్న రాయుడు బి. ఈరప్ప, వాసవి, ఎస్. చంటి, విద్యార్థులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మాన్ని కాపాడడం అంటే ఆశ్రమాలను ఆలయాలను కూల్చడమేనా

**జ్యోతి క్షేత్రంలో కాశిరెడ్డి నాయనఆశ్రమాలను కూల్చివేయడం అరాచకం**

**తెలుగు నాడు ప్రజా సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు వైసీపీ రాష్ట్ర నాయకుడు సత్య సాయినాథ్ శర్మ ఆగ్రహం**



కమలాపురం మేజర్ న్యూస్: సనాతన ధర్మమంటే ఆలయాలను ఆశ్రమాలను కూల్చడమేనా... ఇదేనా రాష్ట్ర అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న సనాతన ధర్మ న్యాయమని అని తెలుగునాడు సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు వైసీపీ రాష్ట్ర నాయకుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనాథలను చేరదీస్తూ ఆకలి కొన్న వారికి అన్నం పెడుతున్న కాశీ నాయన మండలంలోని జ్యోతి క్షేత్రంలో కాశీ నాయన ఆశ్రమ నిర్మాణాలను రాష్ట్ర ప్రభుత్వం కూల్చివేయడం తీవ్రమైన అరాచకమని కమలాపురంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు గత అనేక సంవత్సరాలుగా కాశీనాయన మండలం జ్యోతి క్షేత్రంలో అనేకమంది అనాథలకు ఆకలిగొన్న వారికి ఆపన్న హస్తంగా ఉందన్నారు. జ్యోతి క్షేత్రంలోని కాశీనాయన ఆశ్రమంలో దిక్కులేని నిరుపేదలకు అనాథలకు ఆశ్రయం కోసం నిర్మించిన తాత్కాలిక షెడ్లను సైతం రాష్ట్ర ప్రభుత్వం ఫారెస్ట్ అధికారులతో కూల్చివేయడం చాలా దారుణమైన సంఘటనగా ఆయన పేర్కొన్నారు. జ్యోతి క్షేత్రంలో కాశీనాయన సేవకులు ఎవరు వ్యాపారం చేయడం లేదని సేవా భావంతో పనిచేస్తున్న ఆశ్రమ నిర్మాణాలను కూల్చివేయడం ఈ ప్రభుత్వానికి ఖచ్చితంగా నిరుపేదల ఆకలి శాపం తగులుతుందన్నారు. సనాతన ధర్మాన్ని ఆధ్యాత్మిక భావనపై అత్యంత శ్రద్ధ చూపుతున్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అటవీ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఇలాంటి దారుణాలు చోటు చేసుకోవడం, చాలా విచారకరమన్నారు. కాశీనాయన ఆశ్రమం వల్ల అక్కడ అటవీ సంపదకు అటవీ సంరక్షణకు ఎటువంటి ఇబ్బందులు లేవని, గత రెండు దశాబ్దాలుగా నిరంతరం అన్నదానం జరుగుతున్న గొప్ప పుణ్యస్థలంగా జ్యోతి క్షేత్రం వర్ధిల్లుతోందన్నారు. మానవతా విచక్షణ కూడా లేకుండా ఫారెస్ట్ అధికారులు అక్కడి తాత్కాలిక రేకుల షెడ్లను నిర్మాణాలను ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా కూల్చివేయడం అనేది ఆధ్యాత్మిక సమాజానికి తీరని కళంకమన్నారు. కాశీనాయన సమాధి పొందిన జ్యోతి క్షేత్రం వల్లనే ఆ మండలానికి కాశీనాయన పేరు పెట్టారని గతంలో రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో గౌరవించిన కాశీనాయన ఆశ్రమాన్ని ఈరోజు కూటమి ప్రభుత్వం కూల్చివేయడం చూస్తే జ్యోతి క్షేత్రంలో నిరుపేదలకు ఆకలిగొన్న వారికి అన్నం పెట్టడం ఈ కూటమి ప్రభుత్వానికి ఏ మాత్రం ఇష్టం లేనట్లు ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ స్థలాలలో అన్నా క్యాంటీన్లు నిర్మించి ఐదు రూపాయలకు ఆహారం పంపిణీ చేస్తూ ఉంటే కాశీనాయన ఆశ్రమంలో ఒక రూపాయి డబ్బు కూడా తీసుకోకుండా సేవా దృక్పథంతో చేస్తున్న విధానం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి నచ్చలేదేమో అని ఆయన ఎద్దేవా చేశారు. కాశిరెడ్డి నాయన గురించి గతంలో చంద్రబాబు నాయుడు కూడా ఎంతో మంచిగా మాట్లాడారని అయితే ఇప్పుడు ఆయన ఆశ్రమాలను కూల్చివేయడంలో ఉన్న మతలబు ఏమిటో ఈ ప్రభుత్వానికే తెలియాలన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వ నాయకులు కాశీ నాయన జ్యోతి క్షేత్ర ప్రాధాన్యతను రాష్ట్ర ప్రభుత్వం పెద్దలకు వివరించి జ్యోతి క్షేత్రంలో క్షమాపణ చెప్పి మరలా కూల్చివేసిన నిర్మాణాలను యధావిదంగా నిర్మింపజేసి జ్యోతి క్షేత్ర విశిష్టతను కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# కుందూలో తగ్గిన నీటి ప్రవాహం

(మొదటి పేజీ తరువాయి)

ప్రవాహం తగ్గడంతో ఆందోళన చెందుతున్నారు ఆ నది నీ నమ్ముకుని ప్రతి ఏటా రైతులు పంటలుసాగు చేసుకుంటారు ఎన్నో వ్యయ ప్రయాసలతో సాగు చేసుకున్న పంటలకు నీటితడులను అందిస్తారు కుందూ నదిలో నీటి ప్రవాహం ఉంటేనే వేసవిలో కాలంలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ఉంటుంది నంద్యాల జిల్లా పైతట్టు ప్రాంతాల్లోని సుంకేసుల బ్యారేజీ మల్లెల పంప్ హౌస్ షుగర్ కేన్ ఛానల్ ద్వారా వచ్చే నీరు సంత జుట్టూరు పికప్ ఆనకట్టకు చేరిఅక్కడినుండి కెసి కాలువకు అక్కడినుంచి అరకొరగా వచ్చే నీటి ప్రవాహం కుందూ నది ద్వారా రాజోలిఆనకట్టకు ఆ నీరు చేరుతుంది.ఆనకట్టకు చేరిన నీరంతా కెసీ కాలువ ఆయకట్టు కు కొద్దిగా కడప జిల్లా దిగువనున్న కుందూనదికి నీటిని వదులుతున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు ఏదేమైనా కుందూ నదిలో నీటి ప్రవాహం తగ్గకుండా నీటిని విడుదల చేయాలని పరివాహక ప్రాంత ప్రజలు రైతులు కోరుతున్నారు.

# పోలి సాయినాథ్ రెడ్డికి డాక్టరేట్



**కడప - మేజర్‌న్యూస్ :** జేఎన్‌టీయూ అనంతపురం సివిల్ ఇంజినీరింగ్ పరిశోధకులు పోలి సాయినాథ్ రెడ్డి డాక్టరేట్ పొందారు. "క్వాంటిఫైయింగ్ ఫ్లడ్ ఎక్స్‌పోజర్ ఇన్ నందిగామ ఆంధ్రప్రదేశ్ యూజింగ్ హైడ్రోలాజిక్ అండ్ హైడ్రాలిక్ మోడల్స్" అనే అంశంపై ప్రొఫెసర్ ఆర్.భవాని పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. ప్రస్తుతం నంద్యాల ఈఎస్సీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అధ్యాపకుడిగా పని చేస్తున్నారు. ఇంతకు ముందు ఐఐటీ మద్రాస్ నుండి ఎమ్.టెక్ పూర్తి చేశారు. వీరు కడప జిల్లా, ఓబులవారిపల్లె మండలం, కోర్లకుంట గ్రామానికి చెందినవారు. వీరి తండ్రి పోలి రామకృష్ణారెడ్డి, తల్లి పోలి విజయమ్మ. వీరి సోదరి పోలి హరిప్రియ, హరిప్రియ భర్త వెంకట రెడ్డి (సబ్ ట్రెజరీ ఆఫీసర్, కడప) సాయినాథ్ రెడ్డి డాక్టరేట్ సాధించినందుకు ఆనందం వ్యక్తం చేశారు.

# అడవి మాసం స్వాధీనం ఒకరు అరెస్టు

**రెంజర్ సుబ్రహ్మణ్యం**



వేంపల్లి మేజర్‌న్యూస్: వేంపల్లి బీట్ లోని కప్పలమడుగు అటవీ ప్రాంతంలో బుధవారం ఫారెస్ట్ సిబ్బంది తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు ఫారెస్ట్ సిబ్బందిని చూసి అనుమానస్పదంగా పారిపోతుండగా సిబ్బంది వెంబడించి పట్టుకున్నారు. వారి వద్ద నుండి నాటు తుపాకి కత్తులు నాలుగు కిలోల కొండ గొర్రె మాంసం పడేసి పారిపోయారు. కుమ్మరాం పల్లి కి చెందిన దామ శ్రీరాములు,చింతకాయల నాగరాజు ల కోసం గాలించగా దామా శ్రీరాములును అరెస్ట్ చేసి వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 మరియు ఆయుధాల చట్టం 1959 లోని పలు సెక్షన్ లను నమోదు చేసి ముద్దాయి నీ పులివెందుల అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ నందు హాజరుపరిచారు.పారిపోయిన మరో ముద్దాయి చింతకాయల నాగరాజు కొరకు అటవీ శాఖ సిబ్బంది గాలింపు చేస్తున్నట్లు వేంపల్లి ఫారెస్ట్ రేంజర్ పి. బాలసుబ్రమణ్యం తెలిపారు.

# బాలికల విద్య వికాసానికి కృషి చేయాలి

**మున్సిపల్ కమిషనర్ పి.జగన్నాథం**



**కమలాపురం, మేజర్‌న్యూస్:** కమలాపురం నగర పంచాయతీ పరిధిలో విద్యను అభ్యసిస్తున్న బాలికలను మంచి విద్యార్థినిలుగా తీర్చిదిద్ది క్రమశిక్షణ అలవరచి, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ ఊహించి, చదివించి, వారి వికాసానికి కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథం తెలియజేశారు. నగరంలోని గిడ్డంగి వారి వీధి అంగన్వాడి సెంటర్ నందు ఏర్పాటుచేసిన భేటీ బచావో బేటి పడావో కార్యక్రమం నందు కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వారు అంగన్వాడీలకు అందజేస్తున్న సహాయ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని వారి యొక్క విద్యా వికాసం తొడ్పు టునకు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రాణి, 1వ సచివాలయం ఏఎన్ఎం, ధనలక్ష్మి, అంగన్వాడి పిల్లలు, మరియు వారి తల్లులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారమే వ్యాపారం

## సూరిశెట్టి ప్రసాద్ గుప్తా



మైదుకూరు, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వ నిబంధన ప్రకారమే వ్యాపారం చేస్తున్నానని మైదుకూరు ప్రముఖ బియ్యం వ్యాపారి సూరిశెట్టి ప్రసాద్ గుప్తా మైదుకూరులో విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. బియ్యం అక్రమ రవాణాపై తనపై వస్తున్న ఆరోపణలను ఈ సందర్భంగా ఆయన ఖండించారు. తాను 25 సంవత్సరాలుగా ధాన్యం కొనుగోలు చేసి తద్వారా బియ్యం వ్యాపారం చేస్తున్నానని ప్రభుత్వం బియ్యం టెండర్ విధానం తీసుకుని వచ్చిందని ఆ విధానం ప్రకారమే గత సంవత్సరంలో అనంతపురం జిల్లాలో ప్రభుత్వం టెండర్ ద్వారా కొనుగోలు చేసిన 25,000 క్వింటాల్ కొనుగోలు చేసి వాటిని పాలిష్ చేసుకుని వ్యాపారం చేశానని, ఎక్కడ మార్కెట్ ఉంటే అక్కడ అమ్ముకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఒకప్పుడు ఫుడ్ గ్రీన్ లైసెన్సు కంట్రోలింగ్ సిస్టం ఉండేదని దానిని ప్రభుత్వం తొలగించిందన్నారు. ప్రస్తుతం బియ్యం దేశంలో ఎక్కడైనా కొనుగోలు చేసి అమ్ముకునే సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. భారతదేశంలో బియ్యాన్ని ఎక్కడైనా కొనుగోలు చేసి అమ్ముకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. గతంలో ప్రభుత్వం నుండి బియ్యాన్ని కొనుగోలు చేసి మార్కెట్ చేసే క్రమంలో కొందరు వ్యక్తులు తన మీద తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారన్నారు.ఫిర్యాదు మేరకు అధికారులు నామీద విచారణ చేసి ఎటువంటి తప్పిదాలు లేవని పేర్కొన్నారు. ఎఫ్‌సిఐ ఫుడ్ కార్పొరేషన్ ఇండియా ద్వారా బహిరంగ వేలంలో అనేక బియ్యం రకాలు టెండర్ల ద్వారా విక్రయిస్తుందన్నారు. ఎఫ్‌సిఐ టెండర్ విధానంలో కర్ణాటక రాష్ట్రంలో 7600 క్వింటాళ్లు కొనుగోలు చేసి పాలిష్ చేసి అమ్ముకుంటున్నానన్నారు. ఈ విధానంలో అమ్ముకునేందుకు ప్రభుత్వము అన్ని అనుమతులు ఇచ్చిందన్నారు. ఈ విధానం తెలియక కొంతమంది అధికారులు వ్యక్తులు నాపై అపోహలు పడుతున్నారన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు మేరకే వ్యాపారం చేస్తున్నాను అక్రమ వ్యాపారం చేయడం లేదన్నారు. కొంతమంది అధికారులకు సైతం ఈ విధానం పై అవగాహన లేదు అందుకే మీడియా ద్వారా అనుమతి పత్రాలను కొనుగోలు పత్రాలను ఇచ్చి అపోహ లేకుండా చేయాలన్న ఉద్దేశ్యంతో ఈ సమావేశం ఏర్పాటు చేశానన్నారు.

# సమాజ, కుటుంబ సేవల్లో మహిళల పాత్ర ఎనలేనిది

## ప్రిన్సిపాల్ యోగాంజనేయులు




వేంపల్లె, మేజర్‌న్యూస్: సమాజ సేవలో, కుటుంబ సేవల్లో మహిళల పాత్ర ఎన లేనిదని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు అన్నారు. శుక్రవారం ఆ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్, ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ప్రభుత్వాసుపత్రి డాక్టర్ రజిత మాట్లాడుతూ యత్ర నార్యేషు పూజ్యతే రమంతే తత్ర దేవత అని పురుణాల్లో చెప్పారన్నారు. మధర్ థెరిస్సా, ఝాన్సీ లక్ష్మీబాయి, కల్పన చావ్లా, ద్రౌపది ముర్ము వంటి ఎందరో వీర మహిళల జీవితాలు ఆదర్శమన్నారు. మహిళలు వివిధ సేవలతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరముందన్నారు. అంతేకాకుండా ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ నాగలక్ష్మిదేవి మాట్లాడుతూ నేటి మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే దేశ ప్రగతి సాధ్యమని, అందుకు అనుగుణంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పోస్టర్ ప్రజెంటేషన్ పోటీల్లో విజేతలకు ఏఎస్సై శ్రీనివాస మూర్తి చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కిరణ్మయి, డాక్టర్ మల్లేశ్వరమ్మ, కేశమ్మ, రేష్మ, గంగాధర్, మాధవరావు, సుధాకర్, రాజారెడ్డి, అరవింద్, వినోద్, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర, పాల్గొన్నారు.

# మార్చి 12న మహా ధర్నా ను జయప్రదం చేయండి



బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్: బ్రహ్మంగారి మఠం మండలంలోని సుందరయ్య భవనంలో వ్యవసాయ కార్మికుల డిమాండ్ల సాధనకై మార్చి 12న మహా ధర్నాను జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు గోవింద్, సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు కోట్ల మంది పేదలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారని వారికి సొంత ఆస్తులు లేక చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు లేక పొట్ట కూటి కోసం ఏ పని దొరికితే ఆ పనికి డిగ్రీ పీజీ చదువుకున్న విద్యార్థులు ఆటో భవన నిర్మాణ ఉపాధి హామీలకు వెళ్తున్నారని, ఆ పనుల్లో కూడా పోటీ పెరిగి చేతినిండా పని దొరకక సుధూర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని వారు అన్నారు. ఈ మధ్యకాలంలో అనంతపురం, పల్నాడు, సత్య సాయి, తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాలో పనికి వెళ్లి వస్తుండగా కూలీలు పెద్ద సంఖ్యలో ప్రమాదంలో చనిపోతూ ఉంటే వారి కుటుంబాలు దిక్కులేని అనాధల్లా తయారవుతున్నారు. ఇంత దారుణమైన పరిస్థితి పేదలు ఎదుర్కొంటున్న వీరి సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందుతున్నాయని పేదలకు అన్నం పెడుతున్న ఉపాధి చట్టాలకి డబ్బులు తగ్గించాలని ప్రజా పంపిణీకి కోత విధించారని వారన్నారు. వ్యవసాయ రంగంలో కూలి పని చేసుకుని జీవిద్దామన్న పని దొరకడం లేదని నాట్ల నుంచి నేర్పిటి వరకు యంత్రాలు వచ్చాయని ఒక పక్క పని లేక పేదలు వందల కిలోమీటర్లు వలసలు పోతుంటే మరోపక్క కూలీలు దొరకడం లేదని సంపన్నులు దుష్ప్రచారం చేయడం దారుణమని పైన ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి మన హక్కుల సాధన కోసం పేదలంతా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఏర్పడింది కాబట్టి మన డిమాండ్ల సాధన కోసం మార్చి 12వ తేదీ బుధవారం విజయవాడలో మహా ధర్నా చేపట్టాం ఈ మహా ధర్నాలో జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం నుంచి పేదలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గురు బ్రహ్మాచారి, శ్రీనివాసులు, ఆంజనేయులు, అరవింద్‌లు పాల్గొన్నారు.

# అనుమానంతో భార్యపై కత్తితో దాడి



చాపాడు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని నక్కలదిన్నె గ్రామంలో అనుమానంతో భార్యపై కత్తితో దాడి చేశాడు. నక్కలదిన్నె బి సి కాలనీకి చెందిన ఎర్రిబోయిన కళావతిపై (40) అనుమానం పెంచుకున్న తన భర్త ఎర్రిబోయిన భాస్కర్ (47) ఆమె పనికిపోయి వచ్చి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో కత్తితో పొదవడంతో ఆమెకు కడుపులో, కాళ్లకు మరియు చేతులకు బలమైన గాయాలు కావడంతో స్థానికులు ప్రొద్దుటూరు ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు, అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి స్విమ్స్ కు అక్కడ నుండి తిరుపతిలోని ప్రైవేట్ హాస్పిటల్ ఐన పద్మావతి హాస్పిటల్ లో చేర్చినట్లు కళావతి కుటుంబ సభ్యులు తెలిపారు. కళావతి కూలి పనులు చేసుకుంటూ పిల్లలను పోషించుకునేది, కళావతికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుమార్తె మార్కపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలో డిగ్రీ చెదువుతుంది, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చాపాడు ఎస్ ఐ చిన్న పెద్దయ్య తెలిపారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రత్యేక కథనం



పులివెందుల మేజర్‌న్యూస్ : స్త్రీ లేకపోతే జననం లేదు స్త్రీ లేకపోతే గమనం లేదు స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు స్త్రీ లేకపోతే సృష్టి లేదు అంతటి గొప్ప విలువ ఉన్న స్త్రీ మూర్తికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకుంటాము. వివిధ దేశాల్లో ఈ పద్ధతి స్త్రీలకు గౌరవం గుర్తింపు గురించి సాధారణ ఉత్సవం నుండి ఆర్థిక రాజకీయ సామాజిక హక్కులకు పోరాటంపై జాగృతి పెంచే విధంగా జరుపుకుంటుంది. మొదట మహిళా దినోత్సవం వేరువేరు తేదీలలో జరుపుకున్నారు చికాగోలు 1908 మే 3న న్యూయార్క్‌లో ఫిబ్రవరి 28/ 1909 జరుపుకున్నారు. ఫిబ్రవరి 27/1910 రెండవ అంతర్జాతీయ సామ్యవాద సమావేశమునకు ముందుగా ఆగస్టు 1910లో అంతర్జాతీయ మహిళా సమావేశం జరిగింది అమెరికా సామ్యవాదులచే ఉద్దేశితులై జర్మన్ సామ్యవాది లూయిస్ జయిట్స్ వార్షిక అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరపాలని ప్రతిపాదించగా జర్మన్ సామ్యవాది క్లారా జట్కిన్ సమర్పించారు 17 దేశాలనుండి వచ్చిన 100మంది మహిళలుపనిగంటలు తగ్గించమని ఓటు హక్కుతో పాటు సమాన హక్కులు సాధించడానికి ఇది సరైన వ్యూహం అని అంగీకరించారు. అమెరికాలో ఫిబ్రవరి చివరి ఆదివారం నాడు మహిళా దినోత్సవం జరుపుకుంటూనే ఉన్నారు 1913లో రష్యన్ మహిళలు వారి మొదటి మహిళా దినోత్సవాన్ని ఫిబ్రవరి చివరి ఆదివారం జరుపుకున్నారు 1914 వరకు మహిళా సమస్యల గురించి ఎన్నో ఆందోళనలు జరిగిన అవేవీ మార్చి 8న జరగలేదు. 1914 నుండి ఆ రోజుని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించుకున్నారు. ఆరోజు ఆదివారం కావడం వలన అలా ప్రకటించి ఉండవచ్చు అని అప్పటి నుంచి అన్ని దేశాల్లోనూ మార్చి 8నే మహిళా దినోత్సవం గా తీర్మానించారు. యత్ర నారీయేషు పూజ్యంతే రమంతే తత్ర దేవత అని సూక్తి ఎక్కడ స్త్రీలు గౌరవింపబడతారో అక్కడ దేవతలు కొలువుంటారని సూక్తి కానీ దేవతగా కొలవవలసిన స్త్రీ మూర్తిని సరిగా గౌరవించడం లేదు. సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలం ఇదే నినాదంతో మార్చి 8న అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నాము. విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు ఎన్నో విజయాలు సాధిస్తున్నారు రంగం ఏదైనా పురుషులతో సమానంగా ఉన్నత శిఖరాలను అందుకుంటున్నారు తాము ఇంటికే పరిమితం కాదంటూ పురుషులకు దీటుగా విజయాలు సాధిస్తున్నారు. ప్రస్తుత సమాజంలో ఎన్నో అవరోదాలు వస్తున్నాయి వాటన్నిటిని అప్రమత్తంగా ఎదుర్కొని సమాజంలో ధైర్యంగా నిలబడాలని కోరుకుంటున్నాను. ఒకప్పటి మహిళలు ఇంటి పనులకు మరియు ఇంటిలోని వారి పిల్లలను పెద్దవారిని చూసుకోవడం మాత్రమే వారి బాధ్యతగా భావించి ఉండేవాళ్ళు మరియు మహిళలు కుటుంబ పరంగాను ఆర్థికపరంగానూ కుటుంబంతో ఏ నిర్ణయం తీసుకునే అవకాశం ఉండేది కాదు. వారికి వ్యక్తిగతంగాను ఏ నిర్ణయం తీసుకోలేక పోయేవాళ్లు ప్రతి చిన్న అవసరానికి ఇంటిలోని పెద్దవాళ్ల మీద కానీ భర్త మీద కానీ ఆధారపడి జీవించేవాళ్ళు కనీసం వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం కూడా మహిళలకు సరైన అవగాహన ఉండేది కాదు. ఆరోగ్యపరంగాను ఇబ్బందులు ఎదుర్కొనేవారు కొంతమంది మహిళలు లైంగికంగా శారీరకంగా హింసకు గురవుతూ ఉండేవాళ్ళు విద్యకు కూడా దూరంగా ఉండేవాళ్ళు సమాజంలో జరిగే ఏ విషయంలో మహిళల నిర్ణయాలు చెప్పడానికి వారికి అనుమతి ఉండేది కాదు మహిళలకు కొన్ని కట్టుబాట్లు మూడో ఆచార వ్యవహారాలు పాటిస్తూ వారి మనుగడ కూడా చాలా ఇబ్బందికరంగా ఉండేది ప్రతి విషయంలో మహిళలు వెనుకబడి వారి జీవితాన్ని ఇంటికే పరిమితం చేస్తూ అన్ని విషయాల్లో వెనుకబడి ఉండేవాళ్ళు అయితే ప్రస్తుతం ఉన్న మహిళలు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిల్లో ఉండగలుగుతున్నారు మహిళలు కోరుకున్న విధంగా జీవించగలుగుతున్నారు మహిళలు చదువుకోవడం వలన మరియు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండడం వల్ల వాళ్ళు వ్యక్తిగతంగాను వ్యాపార పరంగాను కుటుంబ పరంగా అన్ని అవసరాలను తీర్చుకోవడంతోపాటు వారి పిల్లల భవిష్యత్తుకు కావలసిన అన్ని అవసరాలను కూడా తీర్చడంలో మహిళలు ముందున్నారు పోను పోను మహిళలు అన్ని రంగాల్లో తమదైన ముద్ర వేసుకుంటూఇంటికి పరిమితం కాకుండా పొదుపు సంఘాల ద్వారా పొదుపు చేయడం వారి అవసరాలకు తగిన విధంగా పెద్ద మొత్తంలో లోన్స్ తీసుకుని విడతల వారీగా ఆ మొత్తం కట్టడం అనేది జరుగుతా ఉంది, అయితే ఆధునిక కాలంలో మహిళల స్థానం గణనీయంగా మారింది ఆమె స్వతంత్రంగా ఆలోచించేలా తన జీవితాన్ని తనే నిర్ణయించుకునేలా ఎదిగింది పాతకాలపు సంకెళ్లు తెంచుకొని పురుషుల సరసన అన్ని రంగాలలో అన్ని రంగాల్లో పోటీ పడుతుంది అయితేఇంకా కొన్ని సంఖ్యలు కొనసాగుతున్నప్పటికీ మహిళలు సమాజంలో గౌరవంతో సమానత్వంతో జీవించాలని ఆకాంక్షిస్తున్నారు మహిళ ఎలా ఉంది ఈరోజుల్లో మహిళ అన్ని రంగాలలో రాణిస్తుంది విద్య రాజకీయాలు వ్యాపారం సైన్యం శాస్త్ర పరిశోధన క్రీడలు ఈ రంగాలలో మహిళ పాత్ర విస్తృతమైనది విద్యలో పురోగమించి ఉన్నత స్థాయికి ఎదుగుతుంది వ్యాపార రంగంలో కొత్త ఆవిష్కరణలు చేస్తుంది అంతరిక్షం నుండి సైన్యంలో సర్వీస్ వరకు అన్ని రంగాలలో బలమైనదని నిరూపిస్తుంది. అయితే ఇంకా కొన్ని సవాళ్లు మిగిలే ఉన్నాయి సమానత్వం సాధించాల్సిన మార్గం ఇంకా పూర్తి కాలేదు గృహహింస అసమానత సామాజిక అడ్డంకులు ఇప్పటికీ కొంతవరకు కొనసాగుతున్నాయి మహిళ ఎలా ఉండాలని అనుకుంటుంది సమాజంలో గౌరవంగా భయం లేకుండా జీవించాలనుకుంటుంది స్వేచ్ఛతో స్వతంత్రంగా తన నిర్ణయాలు తానే తీసుకోవాలి అనుకుంటుంది. వ్యక్తిగతంగా ఆర్థికంగా మానసికంగా బలంగా ఉండాలనుకుంటుంది పురుషులతో సమాన అవకాశాలు రావాలని అనుకుంటుంది కుటుంబ బాధ్యతలతో పాటు తన కలలు సాకారం చేసుకోవాలని ఆశిస్తుంది. మహిళ ఎలా ఉంటే బాగుంటుంది ఆత్మవిశ్వాసం ఉన్న మహిళ సమాజానికి ఒక గొప్ప ప్రేరణగా మారుతుంది చదువుతో ఆర్థిక స్వావలంబనతో నైపుణ్యంతో ఎదగాలి హక్కుల గురించి తెలుసుకోవాలి అవసరమైన చోట పోరాడాలి సాంప్రదాయాల నుంచి విలువలను కాపాడుకుంటూ ఆధునికత స్వీకరించాలి కుటుంబం సమాజం మహిళలకు మద్దతుగా నిలిస్తే ఆమె మరింత సాధించగలదు. ఒక మహిళ ఎదిగితే కుటుంబం ఎదుగుతుంది కుటుంబం ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుంది సమాజం అభివృద్ధి చెందితే దేశం ముందుకు సాగుతుంది అందుకే మహిళలను గౌరవిద్దాం ఆమెను సమానంగా చూస్తూ సమాజంలో సమాన అవకాశాలు ఇస్తే మహిళ మరింత ప్రగతిని సాధించి దేశ అభివృద్ధికి పాల్పడుతోందని నా ఉద్దేశం.



## జ్యోతిరెడ్డిని పరామర్శించిన తులసిరెడ్డి

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ కడప జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ శ్రీమతి దేవిరెడ్డి జ్యోతి రెడ్డి ఇటీవలే బెంగుళూరులో రెండు మోకాళ్ళ కీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకొని పులివెందుల స్వగృహానికి వచ్చారు. జ్యోతిమ్మ భర్త డా. సదాశివా రెడ్డి కూడా ఇటీవలెనే చేతికి శస్త్ర చికిత్స జరిగింది. ఈ విషయం తెలిసి రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డా. నర్రెడ్డి తులసి రెడ్డి పులివెందులలో జ్యోతి రెడ్డిని సదాశివారెడ్డిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తులసి రెడ్డి వెంట పి. భాస్కర్ రెడ్డి, తిరుపాల్ రెడ్డి, నాగరాజు, తమ్మిశెట్టి వెంకటేష్, అమర్, ఉత్తన్న, రాజు, ఐచర్ రమణ వున్నారు.

### జిల్లా ఆంధత్వనివారణ సంస్థ సహకారంతో

# లింగాల హైస్కూలు విద్యార్థులకు కంటిఅద్దాల పంపిణీ





లింగాల మేజర్ న్యూస్ సర్వేంద్రియానానయనం ప్రధానం అంటారు, అటువంటి ప్రాముఖ్యంగల కళ్ళను చాలా జాగ్రత్తగా చూసుకోవాలని, ముఖ్యంగా విద్యార్థులు మొబైల్ ఫోన్లు, టీవీలను నిత్యంచూస్తూ, కంటిపై ఒత్తిడి పెరిగి, అంధత్వం, దృష్టిలోపాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని, కనుక కంటిని ఎక్కువ శ్రమపెట్టకుండా, సరైన పౌష్టికాహారమైన కోడిగుడ్లు, మాంసం, చేపలు,ఆకుకూరలు, క్యారెట్ వంటి కాయగూరలు ఎక్కువగా తీసుకోవాలని, తద్వారా దృష్టిలోపాలను నివారించేందుకు అవకాశం ఉందని లింగాల ప్రాథమికఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుభాషిణి పేర్కొన్నారు. జిల్లాఆంధత్వనివారణ సంస్థ ఆధ్వర్యంలో ఎగువలింగాల జిల్లాపరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో కడపఆంధత్వ నివారణ సంస్థ వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో, గతంలో స్క్రీనింగ్ శిబిరంలోగుర్తించిన దృష్టిదోషాలు గల విద్యార్థులకు కంటిఅద్దాలను ఉచితంగా పంపిణీచేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా బ్లైండ్ కంట్రోల్ సొసైటీ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న దాదాపు నాలుగుకోట్లమంది అంధులలో కోటి మందికి పైగా భారతదేశంలోనే ఉన్నారని, అందులో 26 శాతం 15 ఏళ్ల లోపు చిన్నారులేనని, ప్రపంచఆరోగ్యసంస్థ, ఆంధ్రప్రదేశ్ అంధత్వ నివారణ సంస్థ, లయన్స్ క్లబ్ వంటి స్వచ్ఛందసంస్థల నిర్విరామ కృషితో కొంతవరకు అందత్వాన్ని తగ్గించి, వారిసమస్యలను నివారిస్తున్నారని, తగిన ముందుజాగ్రత్తలు తీసుకుంటే దృష్టిలోపాలను 80 శాతంవరకు ముందే అరికట్టవచ్చునని, తమ జిల్లాఆంధత్వనివారణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ప్రభుత్వపాఠశాలలు, విద్యాసంస్థల్లో ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహించి, దృష్టిదోషం ఉన్న చిన్నారులను గుర్తించి, వారికి అవసరమైన శస్త్రచికిత్సలు, వైద్య చికిత్సలు, కంటి అద్దాలు, మందులు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు కంటిఅద్దాలను వైద్యాధికారులు, ఇన్చార్జి హెడ్మాస్టర్ సురేష్ రెడ్డి తదితరుల చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో లింగాల ప్రభుత్వఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ సుభాషిణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శివరాం,బాధ్య ప్రధానోపాధ్యాయులు గజ్జల సురేష్ రెడ్డి, దివ్యాంగుల ప్రత్యేకవిద్యాసహాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, వైద్యఆరోగ్య సిబ్బంది కుసుమకుమారి, ఆసియాబేగం తదితరులు పాల్గొన్నారు



## లయోలాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ స్థానిక పులివెందుల పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాలలో నేడు అంతర్జా తీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు కళా శాల ప్రిన్సిపల్ జోజి రెడ్డి ఆహ్వాన మేరకు పులివెందుల పట్టణ చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీలత ముఖ్య అతిథిగా విచ్చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ గొప్పతనం గురించి వివరించారు. పూర్వకాలంతో పోలిస్తే ప్రస్తుత వర్తమాన కాలంలో మహిళలకు చాలా అవకాశాలు ఉన్నాయని అన్ని రంగాల లోనూ మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఏర్పడుతున్నదని, ప్రస్తుతం చాలామంది మహిళలు లోకో పైలట్ గా, ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ ,సివిల్ సర్వీస్, ఇతర శాఖ లలో చాలామంది స్థిరపడి ఉన్నారని అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని మనము కూడా ముందడుగు వేసి మన సత్తాను ప్రపంచానికి చాటి చూపాలని ఆమె పేర్కొన్నారు. మహిళలకు ఉన్న ప్రత్యేక హక్కులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సి పాల్ చిన్నప్ప ఉమెన్ సెల్ ,యన్.యస్.యస్ కో.ఆర్డి నేటర్లు కళ్యాణి రెడ్డి, శ్రీమతి గంగాదేవి మరియు ఇతర మహిళ ప్రొఫెసర్లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు...

## నేడు స్వామిత్ర పై శిక్షణ కార్యక్రమం

### ఎంపీడీవో రమణారెడ్డి

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న స్వామిత్ర పై పోరుమామిళ్ల మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనంలో శనివారం ఒకరోజు శిక్షణ తరగతి నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆర్ రమణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణకు బద్వేల్ డివిజన్లోని 11 మండలాల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డీజిల్ అసిస్టెంట్లు హాజరవుతారని తెలిపారు.

## మహిళా ధాత్రి పురస్కారాలు ప్రదానం చేసిన వివేకానంద ఫౌండేషన్




కాశి నాయన మేజర్ న్యూస్ మండల పరిధిలోని ఓబులాపురం గ్రామం సమీపంలో గల సగిలేరు నది ఒడ్డున ఉన్న వివేకానంద సేవాశ్రమంలో శుక్రవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ సలహా దారులు రాజోలి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మహిళ అంటే కమ్మనైన అమ్మతనానికి చిరునామా అని, మానవ జీవితం అనే నాటకంలో అమ్మ అనే పాత్ర అరుదైనది మరియు అద్భుతమైనదన్నారు. అలాంటి అమ్మ పాత్రలో మహిళలందరూ జీవిస్తారు గృహిణిగా మెప్పిస్తారని కానీ, కొందరు మాత్రం గృహిణిగా ఉంటూనే తమవృత్తిలో కూడా ప్రత్యేకతను చాటుకుంటుకుంటున్నారని, మరి కొందరు సమాజంలోని ప్రతిప్రాణి పట్ల అమ్మతనాన్ని చూపిస్తున్నారన్నారు. కుటుంబం పట్ల, వృత్తి పట్ల, సమాజం పట్ల అత్యంత బాధ్యతగా వ్యవహరిస్తున్న మహిళలను రెండు రాష్ట్రాల స్థాయిలో 28 మందిని గుర్తించి మహిళా దినోత్సవం సందర్భంగా "మహిళాధాత్రి" పురస్కారాలు అందశామని వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రముఖ సామాజిక సేవకురాలు జి. సుజాత, సంస్థ ప్రతినిధులు ఆర్ రంగరాజు, సన శ్రీనివాసులు, అరుణ, రామతులసి, శ్రావణి, లక్ష్మి, గీత, శ్రీనివాస రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



## నీటి సమస్య తలెత్తకుండా చర్యలు

### మున్సిపల్ కమిషనర్ రాముడు

పులివెందుల మేజర్న్యూస్ పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రతి వార్డులోనూ నీటి సమస్య తలెత్త కుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు సూచన లు సలహాలు సూచించారు ఈ కార్యక్రమంల భాగంగా శుక్రవారం మున్సిపల్ కమిషనర్ డి రాముడు మున్సిపల్ ఇంజినీర్ చిదానంద రెడ్డితో కలిసి పట్టణం లోని మంగళ కాలనియందు పర్యటించికాలని నందు వున్న నీటి సరఫరా పైప్ లైన్వాల్వ్లను పరిశీలిం చారు. ప్రజలకు నీటి సరఫరా విషయంలో ఎలాంటి అంతరాయం కలగకూడదని అన్నారు. సచివాలయం అమెనిటీ సెక్రటరీ నీటి సరఫరా లైన్ మెన్తో కలిసి రోజు ఉదయం వార్డుల యందు తిరుగుతూ ఎక్కడ నీటి సమస్య రాకుండా చూడా లన్నారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సేవ్ ది గర్ల్ చైల్డ్-ఎడ్యుకేట్ ది గర్ల్ చైల్డ్



జమ్మలమడుగు మేజర్ న్యూస్:అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలు మార్చి1 నుండి మార్చి8 తేది భాగంగా శుక్రవారం నాడు బొమ్మేపల్లి లోని ఎమ్ పియుపి స్కూల్లో అంగన్వాడీ సీఐటీయూ యూనియన్, సచివాలయం మహిళాఉద్యోగులు,పాఠశాల ఉపాధ్యా యులు సంయుక్తంగా బేటి బచావో బేటి పడావో,బాల్య వివాహాలు నిర్మూలన, బాలికల సంరక్షణ చట్టాలుపై అవగా హనా కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి కామ్రేడ్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ బాలికలకు బాల్యదశలోనే 18 సంవత్సరాల వయసు నిండని అమ్మాయి కి వివాహము చేయడం చట్ట ప్రకారము నేరం. బాలికల ఆరోగ్యం, విద్యావకాశాలను దెబ్బతీయడం, హక్కుల ఉల్లంఘన, ఆడుకుంటూ ఆహ్లాదంగా సాగిపోయే చిన్నారుల బాల్యాన్ని చిదిలం చేసే బాల్య వివాహాలను అంతం చేయడానికి బాలికల సంరక్షణ కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చట్టాలు రూపొందించి విశేషంగా కృషి చేస్తున్నాయి అన్నారు. గర్భిణీ మహిళలు, బాలలసంరక్షణ, పోషకహారం, రోగనిరోధకత, ఆరోగ్య పరీక్షలు, ఇమ్యూనై జేషన్,ప్రీ స్కూల్, ఎదుగుదల కోసం ప్రభుత్వంచే రూపొందించ బడిన ఐసీడీఎస్ కార్యక్రమం దేశవ్యాప్తంగా పనిచేస్తున్నది అన్నారు. సచివాలయం మహిళా పోలీస్ గురుదేవి మాట్లాడుతూ సమాజంలోని బాల్య వివాహాలను నిర్మూలిం చడానికి బాల్య వివాహాల నిషేధ చట్టం 2006ను అమలులోకి తెచ్చింది. ఈ చట్టం ప్రకారం బాల్య వివాహాలను నిషేధించడం,బాధితులకు రక్షణ కల్పించడం వారిని ప్రోత్సహించడం వంటి నిబంధనలతో పకడ్బందీగా ఉన్నది అన్నారు. సేవ్ ది గర్ల్ చైల్డ్-ఎడ్యుకేట్ ది గర్ల్ చైల్డ్ అనే నినాదం తో బేటీ బచావో,బేటీ పఢావో అనే పథకాన్ని బాలికల సంక్షేమం కోసం, వారి చదువుల కోసం భారత ప్రభుత్వం 2015లో ప్రారంభించింది. కార్యక్రమంలో సీఐటీయూ ఉపాధ్య క్షులు ఎ.వినయ్ కుమార్ బొమ్మేపల్లి సచివాలయం సోషల్ వెల్ఫేర్ బి.నాగజ్యోతి, ఎమ్ పియుపి స్కూల్ ఉపాధ్యాయులు శివశంకర్ రెడ్డి,కే.మురళి, పి.జయనారాయణమ్మ, అంగన్వాడీకమిటీ సభ్యులు కే.నాగమునింద్ర కుమారి, యు.లక్ష్మికళ,శాలిని, గ్రామ మహిళలు పాల్గొన్నారు.




## రైతులకు పొలంబడి కార్యక్రమం

లింగాల మేజర్ న్యూస్:- లింగాల మండలంలోని దొండ్లవాగు గ్రామ పంచాయతీలోని రైతు సాధికార సంస్థ ప్రకృతి వ్యవసాయ విభాగం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఫ్రీ బ్యాలెట్ కార్యక్రమం నిర్వహిస్తూ, రైతులను పొలాన్ని గుర్తించడం జరిగింది ఈ పొలంబడి కార్యక్రమంలో పొలములో రైతు యజమాని పద్ధతిలో నుండి పురుగులు తెగుళ్లు పంటల జీవవైవిధ్యం గురించి పొలంలో పొలం బడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ పొలంబడి కార్యక్రమంలో గ్రామ రైతులు అధికారులు అందరూ కూడా ఆ పంటను సమస్యలను పరిశీలించి వాటికి పోషక లోపాలను ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో జీవామృతాన్ని తయారు చేయించడం జరిగిందన్నారు. కార్యక్రమం లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది న్ ఫ్ ఏ నరసింహారెడ్డి, మ్ టీ.భాస్కర్ రెడ్డి పి ర్ పి.జయ నాయక్, మెంటర్ ఇన్ నీలావతి, ఐసిఆర్పి, మునిలక్ష్మి, గంగా భవాని, సాహితి రైతులు పాల్గొన్నారు.




## పన్నులు వంద శాతం వసూలు చేయండి

### ఈఓపిఆర్డి సురేష్ బాబు

చెన్నూరు మేజర్ న్యూస్ : గ్రామ పంచాయతీలో మార్చి ఆఖరుకు వంద శాతం పన్ను వసూళ్లు పూర్తి చేయాలని ఈఓపిఆర్డి సురేష్ బాబు అన్నారు.స్థానిక పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సిబ్బందితో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నుల వసూలు ప్రక్రియను వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. పంచాయతీ రాజ్ కమీషనర్, డిపిఓలు సమీక్షా సమావేశంలో వసూళ్లను త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని సూచించారన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయని పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కరెంట్ బకాయిలపై సమీక్షా నిర్వహించారు.ఆర్థిక సంవత్సరం ముగియనుండడంతో వార్డుల వారీగా పన్నులు వసూలు చేయాలనీ సూచించారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

# శని,ఆదివారాల్లో రిజిస్ట్రేషన్లు యధాతథం

## సబ్ రిజిస్ట్రార్ సాకి ఈశ్వరయ్య



వేంపల్లి మేజర్ న్యూస్: వేంపల్లి మండల పరిధిలోని పరిసర ప్రాంత ప్రజలు (రెండవ శనివారము మరియు ఆదివారము) 7 మరియు 8 తేదీలలో రిజిస్ట్రేషన్లు యధాతథంగా జరుగుతాయని వేంపల్లి సబ్‌రిజిస్టార్ ఈశ్వరయ్య తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి రోజు లాగానే రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు ప్రభుత్వం అవకాశం కల్పించబడినదనీ రెవిన్యూ శాఖలో రీ సర్వే ద్వారా ఏర్పడిన %్రూవీ% నెంబర్లకు సంభందించి ప్రభుత్వం డిసెంబర్ - జనవరి నెలలో నిర్వహించిన గ్రామ రెవిన్యూ సభలలో రైతుల నుండి వచ్చిన అర్జీలను పరిశీలించి గత 16 నెలలుగా రిజిస్ట్రేషన్లకు నోచుకోని ముత్తుకూరు, నాగూరు, రామిరెడ్డిపల్లి పెండ్లూరు, చీమలపెంట, సి.గొందిపల్లె, ఆమని విశ్వనాధపురం, అద్దాలమర్రి, అంజనేయపురం, గోనుమాకులపల్లె, తగెడుపల్లె, మోయిళ్ళచెర్వు గ్రామాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుటకు రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాదికారులైన కడప జిల్లా రిజిస్ట్రారు శ్రీ %ాఎచీ% బాబు మరియు డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్, కడప శ్రీ ప్రసాద్ , మరియు మండల తహసీల్దార్లు జిల్లా రెవిన్యూ శాఖ అధికారులు, జిల్లా సం యుక్త కలెక్టర్ల సహకారముతో ప్రస్తుతం రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని తెలిపారు. వీరపునాయునిపల్లి మండలం అనిమల గ్రామ పంచాయతీ నుండి వేరుకాబడిన గంగిరెడ్డి పల్లి గ్రామ ములలో భూములు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అడ్డంకులు పోయా యన్నారు. వేంపల్లి పట్టణ ప్రజలు, రియల్టర్లు, లేఅవుట్ వెంచర్ యజమానులు, సహకార సంఘాల ద్వారా రుణాలు పొందు చిన్నకారు, సన్నకారు రైతులు, బ్యాంకుల ద్వారా లోన్లు తీసుకొనువారు, క్రయవిక్రయాలు జరుపువారు, స్థిరాస్తులను తమ కుమారులకు, భార్యకు, కుమార్తెలకు పొలాలు, స్థలాలు, ఇల్లు దానముగా ఇవ్వవ లసిన వారు తమ కార్యాలయానికి ఆఫీసు పనివేళలో సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని తెలియజేయదˊమైనదన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం నుండి ఏటువంటి లేఅవుట్ అప్రూవల్ లేకుండా యజమానులు ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలియజేసారు.

## డాక్టర్ ఫణి రాజ్ కుమార్‌ను అభినందించిన ఎంఈఓ నిర్మల



కాశి నాయన మండలం రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలకు గ్రంథాలయ పుస్తకాల వితరణ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేదింటి బిడ్డల చదువుకోసం హరిత ఫౌండేషన్ ద్వారా ఆ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఫణి రాజ్ కుమార్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కాశినాయన ఎంఈఓ నిర్మల, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ పేర్కొన్నారు. అమెరికాలో నివాసం ఉంటున్న డాక్టర్ ఫణిరాజ్ కుమార్ హరిత ఫౌండేషన్ ప్రతినిధులు దాదా పీర్,మహేష్ కుమార్, పరిమళ జ్యోతి ద్వారా పదివేల రూపాయలవిలువ చేసే గ్రంథాలయ పుస్తకాలను శుక్రవారంఎం.ఇ.ఓ. నిర్మల, హెచ్‌ఎం రవీంద్రబాబుల చేతుల మీదుగా రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఇ ఓ నిర్మల మాట్లాడుతూ డాక్టర్ ఫణి రాజ్ కుమార్ హరితఫౌండేషన్ ద్వారా గత ఏడాది రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలకు 50000 రూపాయల విలువ చేసే మినీ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారన్నారు. అలాగే ఈ ఏడాది కూడా ఈ పాఠశాలకు పదివేల రూపాయలతో కథల పుస్తకాలతో పాటు శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలు అందజేయడం హర్షణీయమన్నారు. కాశినాయన మండలంలోని రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల విజ్ఞానాభివృద్ధికి హరిత ఫౌండేషన్ కృషి చేయడం అభినందనీయమంటూ కొనియాడారు. సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత పరిమళ జ్యోతి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా హరిత ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఫణి రాజ్‌కుమార్ ఇక్కడి యానాదులకు, విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. గత ఏడాది రెడ్డి కొట్టాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి విద్యార్థులను, వారిని తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను ప్రశంసించారన్నారు. అమెరికా నుండి డాక్టర్ ఫణి రాజ్‌కుమార్ ఓ సందేశమిస్తూ... విద్యార్థులు పుస్తక పఠనంపై మక్కువ పెంచుకొని గ్రంథాలయ పుస్తకాలను చదివి విజ్ఞానవంతులై అభివృద్ధి బాటలో పయనించాలన్నారు. పుస్తక పఠనంతోనే విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకుంటారన్నారు. భవిష్యత్తులోనూ విద్యార్థుల విజ్ఞానాభివృద్ధికి, పర్యావరణ పరిరక్షణకు హరిత ఫౌండేషన్ ద్వారా తన వంతు సహాయ సహకారాలుంటాయన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీంద్రబాబు, ఉపాధ్యాయులు దాదా పీర్, వాకాచంద్రశేఖర్, విజయలక్ష్మి,పరిమళ జ్యోతి, సురేష్ కుమార్, మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పొలాలు సందర్శించిన ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ పీఎండిఎస్

వేముల మేజర్ న్యూస్ వేముల మండలంలో దుగ్గన్నగారి గ్రామంలో డీపీఎం , ఎస్ వి ప్రవీణ్ కుమార్ మోడల్‌ను సందర్శించి వారి అనుభవాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. వేముల గ్రామంలో సోమేస్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి వేసిన పీఎండిఎస్ పొలాలను, అంతర పంటలను విజిట్ చేసి ఆ రైతులు ప్రకృతి వ్యవసాయంలో పండిస్తున్న పంటలను, వారు పాటిస్తున్న పద్ధతులను క్షుణ్ణంగా అడిగి వారి అనుభవాలు అడిగి తెలుసుకున్నారు మరియు ముందుకు పోవడానికి వారికి సూశనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం మరింతగా ముందుకు పోవడానికి మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలి అని రైతులు కోరడం జరిగింది. కార్యక్రమంలో పులివెందుల డివిజన్ ఎంటి భాస్కర్‌రెడ్డి, మార్కెటింగ్ రవీంద్ర గౌడ్, యూనిట్ ఇంచార్జిలు, రామ్మోహన్‌నాయుడు, వెంకటేష్, అంజన్ రెడ్డి, ఐసీర్ పి, శివ మనోహర్ రెడ్డి రైతులు హాజరు కావడం జరిగింది.



## దోమల నివారణకు ఏ.సి.యం. పిచికారీ

### సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య

వేముల మేజర్ న్యూస్ వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బెస్తవారిపల్లె దగ్గర ఉన్న రోడ్డు నిర్మాణ కార్మికుల తాత్కాలిక వసతి గృహములలో దోమల నివారణ కొరకు ఏ.సి.యం (ఆల్ఫాసైపర్ మిత్రిన్) పిచికారీ చేయడమైనది. కార్యక్రమములో సబ్ - యూనిట్ అధికారి సిద్ధయ్య. మట్లాడుతూ జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆదేశాల మేరకు రోడ్డు నిర్మాణ కార్మికులు తాత్కాలిక వసతి గృహములలో కార్మికులు ఎలాంటి దోమ కాటు గురి కాకుండా ముందుస్తు జాగ్రత్తగా ఏసియం. పిచికారీచేస్తున్నాము అని. ఈ ఆల్ఫాసైపర్ మిత్రిన్ 10 నుండి 12 వారాల వరకు దాని యెక్క పని సామర్థ్యం కలిగి ఉంటుంది. స్ప్రేయింగ్ చేసిన ప్రదేశంలో దోమ వాలితే నిముషాల్లో చనిపోతుంది అని సిద్ధయ్య అన్నారు. ఈ కార్యక్రమములో సి.హెచ్.ఓ. వీణా కుమారీ. ఆశా కార్యకర్త లక్ష్మిదేవి పాల్గొన్నారు.

# పంట నమోదు, ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలి

## మండలంలో 94 శాతం ఈకేవైసీ పూర్తి



ముద్దనూరు మేజర్ న్యూస్: పంటలను సాగు చేసిన రైతులు పంట నమోదు కచ్చితంగా చేయించుకోవాలని అలాగే ఈకేవైసీని పూర్తి చేసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ వీటిని మరువద్దని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఇంతవరకు ముద్దనూరు మండలంలో 94.78 శాతం ఈ కేవైసి పక్రియ పూర్తి అయిందన్నారు. అలాగే మండలం లో పంట నమోదు చేసుకుని ఈకేవైసి చేయించుకోకుండా 153 మంది రైతులు పెండింగ్ ఉన్నారని తెలిపారు. ఈ కేవైసి పెండింగ్ లో ఉన్న రైతులు వెంటనే ఆయా గ్రామాల రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి ఈకేవైసి పూర్తి చేసుకోవాలన్నారు. ఈకేవైసి కాకపోతే వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే ఏ పథకం కూడ వర్తించదు అన్నారు. మండలం వ్యాప్తంగా శనగ 2913 ఎకరాలు, మినుము 935 ఎకరాలు, జొన్న 1970 ఎకరాలు, మొక్క జొన్న 331 ఎకరాలు, నువ్వులు 390 ఎకరాలు, పెసర 101 ఎకరాలు, ఉలవ 228 ఎకరాలు, వేరు శనగ 74 ఎకరాలు, కొర్ర 28 ఎకరాలు, ఉల్లి 92 ఎకరాలు, కంది 21ఎకరాలు, రాగి 15 ఎకరాల్లో పంట నమోదు చేశారు అని తెలిపారు.మండలంలో పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ఈకేవైసి తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే ప్రతి పథకంను, ప్రతి రైతు లబ్ది పొందాలి అన్నదే తమ ధ్యేయం అన్నారు. అలాగే రైతు రిజిస్ట్రీ కూడా సిబ్బంది ఇప్పటివరకు 4095 మంది కి పూర్తి చేశారు. ఇంకా ఎవరైనా చేయించుకొని రైతులు ఉంటే రైతు సేవా కేంద్రానికి వెళ్లి రైతు రిజిస్ట్రీ చేసుకుని వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే పథకాలను లబ్ది పొందాలి అన్నారు. రైతులు ఆ మేరకు స్పందించాల్సిన అవసరం ఉందన్నారు.

## ఇఫ్తార్ విందు ఇచ్చిన శ్రవణ్ కుమార్ రెడ్డి

కలసపాడు మేజర్ న్యూస్ కలసపాడు మండల టిడిపి యువ నాయకుడు బుస్కు శ్రవణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకుఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది ఈ విందులో ముస్లిం సోదరులు కలసపాడు తెదేపా నాయకులు మాజీ జడ్పిటిసి దాదన్న భూపాల్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లింలు హిందువులు ఐకమత్యంతో అన్నదమ్ముల మాదిరిగా ఉండాలని ప్రతి ఒక్కరూ సోదర భావం కలిగి ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులుఅప్పుర్ సగిలేరు డైరెక్టర్ పట్టాభిరామిరెడ్డి రామాపురం రసూలు వీరారెడ్డి కలసపాడు సలీం షామీరు తెల్లపాడు ఈశ్వర్ రెడ్డి ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ

## పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి

పులివెందుల మేజర్న్యూస్ పులివెందుల నియోజకవర్గం లో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి సి ఎం ఆర్ఎఫ్చెక్కులను శుక్రవారం పులివెందుల తెలుగుదేశం కార్యాలయంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి బిటెక్ రవి లబ్దిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ విషయంలో చాలా అలసత్వం ఉండేదని కష్టకాలంలో కూడా ముఖ్య మంత్రి సీఎం చంద్రబాబు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల విషయంలో ఆలస్యం కాకుండా చర్యలు తీసుకుంటున్నా రన్నారు.ఎవరైనా బాధితులు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్కు దరఖాస్తు చేసుకోవచ్చునని ఈ సందర్భంగా బీటెక్ రవి సూచించారు. లబ్ధి దారుల వివ రాలు రాధ, రావులకొలను రూ.43,565లు, రామగంగి రెడ్డి వెంపల్లె రూ.3,50,000లు, షికినా బేగం, పులివెందుల రూ. 3,75000లు, మహబూబ్ బాషసింహాద్రి పురం రూ.1,34,077లు, విష్ణుప్రియ, పెర్నపాడు రూ. 80,032లు అంకమ్మ, నల్లపురెడ్డిపల్లె రూ. 3,54,253లు, భరత్ యాదవ్, పెద్దజుటురు రూ. 30,000లు, శంకర గురజాల. రూ.




51,310లు, వెంకటశివ. వెంపల్లె. రూ. 40,000లు, మల్లమ్మ ముత్తుకూరు.రూ.25,000లు, లక్ష్మీదేవి సింహాద్రి పురం. రూ.40,000లు, మహతిస్వర్ రెడ్డి సింహాద్రి పురం. రూ.40,000లు, హుస్సేన్ పిరా. విరన్నగట్టుపల్లె రూ. 80,695లు, అభిషేక్ రెడ్డి. వెలిదం డల్లా. రూ.49,622 లు మొత్తం 14మంది లబ్దిదారులకు గాను 18,34,554 లు సంబంధించిన చెక్కుల ను బీటెక్ రవి చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమం లో లబ్ధిదారులు టిడిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## జ్యోతి క్షేత్రాన్ని కాపాడుకుందాం

కాశినాయన మేజర్న్యూస్ మండలం వెలసిన శ్రీ అవధూత కాశినాయన ఆశ్రమం వద్ద ఉన్న వసతి భవనాలను తొలగిస్తున్న ఫారెస్ట్ రెవెన్యూ అధికారులు... గత కొన్ని సంవత్సరాలుగా టైగర్ జోన్ లో ఆశ్రమం మరియు ఆశ్రమ భవనాలు ఉన్నాయంటూ ఆశ్రమ నిర్వాహకులకు నోటీసులు అందించిన అధికారులు... భవనాలను కూల్చి వేయొద్దు అంటూ అడ్డుకున్న స్వామీజీలు భక్తులు భక్తుల ఆందోళన మధ్య కొనసాగు తున్న కూల్చివేతలు...ధార్మిక సంస్థలకు బోర్డు ఏర్పాటు చేస్తానని చెప్పిన మన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఉన్న ఫారెస్ట్ డిపార్ట్మెంట్ఈ విధంగా భక్తుల మనోభావాలు దెబ్బతినేలా చేస్తుంటే మాలాంటి సాధు సందువులకు నమ్మకంమీ మీద మీ ప్రభుత్వం మీద నమ్మకం కోల్పో తున్నాము ఇప్పటికైనా జ్యోతి క్షేత్రాన్ని రక్షించి భక్తుల మనోభావాలను దెబ్బతీయకుండా కాపాడాలని వేడుకుంటున్నాము.



## వృద్ధులకు అన్నదాన కార్యక్రమం

లింగాల మేజర్ న్యూస్:- లింగాల మండలంలోని ఇప్పట్ల గ్రామ సమీపాన ఉన్న లీలావతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో లింగాల గ్రామ నివాసి కొమ్మ మహేశ్వర్ రెడ్డి భార్య అంకాలమ్మ కుమారుడు కీర్తిశేషులు కొమ్మ శివ మోహన్ రెడ్డి (31)పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం లీలావతి చారిటబుల్ ట్రస్ట్లో వృద్ధులకు అన్నదాన కార్య క్రమం నిర్వహించామన్నారు. మహేశ్వర్రెడ్డి మాట్లాడుతూ 2016 సంవత్సరం నుండి ప్రతి ఏటా మా బాబు పుట్టిన రోజు సందర్భంగా లీలావతి చారిటబుల్ ట్రస్ట్లో అన్న దాన కార్యక్రమం జరిపించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలకు వృద్ధులకు అన్నదానం చేయడం ఎంతో సంతోషాన్ని కలుగజేస్తుందని ఆయన సంతోషంగా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మ మహేశ్వర్ రెడ్డి, భార్య అంకాలమ్మ, గుణగనపల్లి రాజశేఖర్, గుర్రప్ప,వృద్ధులు పాల్గొన్నారు.

# మహిళలు ఎందులోనూ తీసిపోకూడదు

## ఎంపీడీఓ రామాంజనేయులు రెడ్డి





పులివెందుల మేజర్ న్యూస్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలలో భాగంగా ఏడవ రోజు ఐసీడీస్ ఆధ్వర్యంలో స్థానిక అహోబిలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్)లో దానంలో ఐసీడీస్ సిబ్బంది మరియు విద్యార్థిని ల చే నిర్వహించిన 2k రన్ ను పులివెందుల ఎంపీడీఓ రామాంజనేయులు రెడ్డి, ఐసీ డీస్ సీడీపీఓ శ్రీలత, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు ఇంట, బయట ఎందులోనూ తీసిపోకుండా అన్నింటి లోనూ ముందంజలో ఉండాలని,ఆర్థికంగాను, మానసికం గాను, శారీరకంగాను దృఢం గా ఉంటూ దేశ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో ఐసీడీస్ సూపర్ వైజర్ లు మాబున్ని, సరితా దేవి, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.




## మహిళా దినోత్సవ వేడుకలు

కాశినాయన మేజర్న్యూస్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలను ప్రిన్సిపాల్ శ్రీ దివాకర్ రెడ్డి ఆదేశానుసారం కళాశాలలో ఉమెన్స్ డే జరిగింది. వైస్ ప్రిన్సిపాల్ శ్రీ సంజీవ రెడ్డి మాట్లాడుతూ స్త్రీ లేనిదే ప్రపంచమే లేదు అని తెలిపారు. మహిళలు, మరియు వారి యొక్క పాత్ర గురించి చక్కగా వివరించారు అలాగే కళాశాలలో సీనియర్ అసిస్టెంట్ అయినటువంటి శ్రీ బాల నారాయణమ్మను మెమంటో తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పి డి షఫీ, సుదర్శన్, హాజీ వల్లి మరియు టీచింగ్, నాన్ టీచింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## 14న చలో పీఠాపురంను జయప్రదం చేయండి

### జనసేన పార్టీ నేత డా.దాసరి రవిశంకర్

వేంపల్లి మేజర్ న్యూస్: జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఈ నెల 14 వ తేదీన పీఠాపురం లో జరుగు తున్న నేప థ్యంలో పులివెందుల నియోజకవర్గ జన సేన పార్టీ నాయకులు, కార్య కర్తలు, అభిమానులు, వీర మహి ళలు బయలు దేరి సభను విజయ వంతం చేయడానికి తరలి రావా లని పులి వెందుల నియోజకవర్గ సీనియర్ నాయకుడు దాసరి రవిశంకర్ పిలుపునిచ్చారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పార్టీ కార్యకర్తలు, అభిమానులు హాజరౌ తున్నారని కాబట్టి పులివెం దుల నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సభకు రాదల చిన వారు 9440305962ను సంప్రదించాలని కోరారు.

# అరటి పంట రక్షణ కోసం సరికొత్త ప్రయోగం

## - రక్షణ కవచంగా చర్మాకోల్ లేదా ఈత మండలు





పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ అరటి పంట సంరక్షణ కోసం అన్నదాతలు సరికొత్త ప్రయోగం చేపడుతున్నారు. పంటకు రక్షణ కవచంగా చర్మాకోల్ లేదా ఈతాకులు ఉప యోగిస్తున్నారు. మొలక దశలో పంటను రక్షించుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకు పెద్ద పెద్ద చదువులు సాంకేతిక విద్య వంటి ఉన్నత చదువులు చదవాల్సిన అవసరం లేదని వారికి ఉన్న పరిజ్ఞానం మేరకు వివిధ రకాల పద్ధతులను పాటిస్తూ ఆశించిన ప్రయోజనాలను రైతులు సాధిస్తున్నారు .మన రైతులు. ఇందుకు అరటిపంట ఒక ఉదాహరణ. ప్రస్తుతం నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో రైతులు అరటి పంట రక్షణకు చర్మకోల్ లేదా ఈతాకులు ఉపయోగిస్తున్నారు. విపరీతమైన ఎండలకు అరటి పిలక ఎదగాలంటే చాలా కష్టం. అవి ఆదిలోనే చనిపోయే అవకాశం కూడా ఉందని రైతులు చెబుతున్నారు. ఈ స్థితిలో పిలక కొంత ఎదుగుదల వచ్చేవరకు చర్మకోల్ లేదా ఈ తాకులు ఉపయోగించడం కనిపిస్తోంది. పిలక దశలో చర్మకో లేదా ఈ తగులు ఇటువంటి పద్ధతులకు సుమారు ఎకరాకు ఐదు నుంచి 8 వేల రూపాయల వరకు ఖర్చు వస్తుందని రైతులు వెల్లడించారు. వేరుశనగ పంటకు కూడా రైతులు సరికొత్త పద్ధతులను అనుసరిస్తున్నారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో పంట పొలాలకు అడవి జంతువుల బెడద ఎక్కువైంది. ఈ స్థితిలో పంట చుట్ట గతంలో విద్యుత్ తీగలు వేసేవారు. అయితే అది ప్రాణాపాయం అని భావించిన రైతులు కొత్త పద్ధతులు ఎంచుకున్నారు. పొలం చుట్టూ చీరలు అమర్చడం చేస్తున్నారు. దీనివల్ల అడవి జంతువులు పంట పొలాల్లోకి రావని చెబుతున్నారు. రక్షణ కోసం రైతులు వివిధ రకాల పద్ధతులను పాటిస్తున్నారు.



## లేబర్ క్యాంప్ నిర్వహించిన కార్మిక శాఖ అధికారి

యర్రగుంట్ల మేజర్ న్యూస్ అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించడంతోపాటు ప్రభుత్వ ఉపాధి పథకాలను చేరవేసేందుకు కేంద్రం ప్రారంభించి ఈ శ్రామ్ కార్మికుల పేర్లు నమోదు చేసుకోవాలని కమలా పురం కార్మిక శాఖ అధికారి ఏ.వి. ప్రసాద్ అన్నారు. శుక్రవారం యర్రగుంట్ల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో లేబర్ క్యాంప్ నిర్వహించి కార్మికులకు ఉచితంగా ఈ శ్రమ్ కార్డు లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ శ్రమ్ గుర్తింపు కార్డు ఉంటేనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందే అవకాశాలు ఉంటా యని పేర్కొన్నారు. అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న వారంతా అర్హులే అన్నారు.కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు రాధాకృష్ణ, నాగేష్, శిలార్, రవి, సూరయ్య ,మల్లేష్,శ్రీనివాసులుపాల్గొన్నారు.

# భూసేకరణ పనులు పూర్తి చేయండి

## కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప - మేజర్ న్యూస్** జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాల్ లో జాతీయ రహదారి భూసేకరణ పురోగతి పనులపై రెవెన్యూ, జాతీయ రహదారి అధికారులు తో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... జాతీయ రహదారి భూసేకరణకు సంబంధించి జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నిటిని ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం జాతీయ రహదారులు నిర్మాణంకు ఎంతో ప్రాదాన్యతనిస్తున్న దృష్ట్యా జిల్లాలో నిర్మితమవుతున్న పలు ప్రాజెక్టుల జాతీయ రహదారుల భూసేకరణకు సంబంధించి అవరోధాలను అధికమించి పనులు వేగవంతం చేయాలన్నారు. దీనికి సంబంధించి రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్లు, జాతీయ రహదారుల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జాతీయ రహదారి భూసేకరణ పనుల త్వరితగతిన పూర్తవడానికి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని పూర్తి చేయాలన్నారు. జాతీయ రహదారి భూసేకరణ పెండింగ్ పనులు సంబంధిత ఆర్డీఓ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టైటిల్ వివాదాలు,ి౦విన్యూ భూవివాదాలకు సంబంధించి ఓపెన్ ఫోరం ఏర్పాటు చేసి గ్రామాల వారిగా ప్రజలతో మాట్లాడి భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. భూసేకరణ చట్టం, పెండింగ్ ఆర్ఆర్ సమస్యలపై అధికారులకు పలుసూచనలు చేశారు. జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో ఆటంకాలు రాకుండా త్వరితగతిన పూర్తి చేసేందు చర్యలు తీసుకోవాలని అన్నారు. తొలుత జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ జాతీయ రహదారి భూసేకరణ పనుల పురోగతి పై ఆయా పనుల వారిగా అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమం లో నేషనల్ హైవేస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట పతి, ఎన్ హెచ్ ఏ ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ నేషనల్ హైవేస్ అధికారులు, పులివెందుల ఆర్డీవో చెన్నయ్య, జమ్మల మడుగు ఆర్డిఓ సాయి శ్రీ,,బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ఏడుకొండలు కలెక్టరేట్ సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.




# మున్సిపల్ ఆఫీస్ గోడలపై ఆకట్టుకున్న పెయింటింగ్స్

**కమలాపురం మేజర్ న్యూస్** కమలాపురం నగర పంచా యతీ కార్యాలయం పహరి గోడపై స్వచ్ఛభారత్, తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం, సేనోప్లాస్టిక్, వేస్ట్ మేనే జ్మెంట్, రీసైక్లింగ్ అంశాలకు సంబంధించిన చిత్రా లను అందముగా చిత్రీకరించారు. వీటి ద్వారా పట్టణ ప్రజలకు పారిశుద్ధ ప్రమాణాలపై అవగాహన కల్పిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథం తెలిపారు. ఈ చిత్రాలను పట్టణ ప్రజలందరూ ఆసక్తిగా తిలకిస్తున్నారు.

# 1బి,అడంగల్ ఆన్లైన్ సమస్యలను పరిష్కరించండి

## ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు టక్కోలి మనోహర్ రెడ్డి

చెన్నూరు మేజర్ న్యూస్: చెన్నూరు మండల పరిధిలోని రైతులు ఆన్లైన్లో 1బి,అడంగల్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని వాటిని పరిష్కరించాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు టక్కోలి మనోహర్ రెడ్డి శుక్రవారం చెన్నూరు తహసిల్దార్ సరస్వతి కి వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో రాచినాయ పల్లె, తదితర గ్రామాల్లోని రైతులు గతంలో ఆన్లైన్లో 1బి,అడంగల్ వారి పేరు మీద ఉన్నాయని ఇటీవల కాలంలో భూముల రీ సర్వే చేసిన సమయంలో రైతుల పేర్లు 1బి,అడంగల్ ఆన్లైన్లో లేకుండా పోవడం ఏమిటని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లామని .రైతులు తమ భూములు పిల్లల చదువుల కోసమని పెళ్లిళ్ల కోసమని రిజిస్టర్ చేసే దానికోసం ఆన్లైన్లో భూముల కోసం 1బి,అడంగల్ కోసం పోతే ఆన్లైన్లో రైతుల పేర్లు లేకుండా ఉన్నాయని తక్షణమే రైతులకు ఆన్లైన్లో 1బి,అడంగల్ సమస్యను పరిష్కరించాలని గతంలో మాదిరిగానే ఆన్లైన్లో రైతుల పేర్లు రావాలని దృష్టికి తెచ్చామన్నారు.గతంలో వైసిపి ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులు గురిచేసిందని భూ హక్కు యాజమాన్య పత్రాలు పేరుతో రీ సర్వే పేరుతో ఒకరి భూములు మరొకరి పేరుతో సర్వే




హద్దు రాళ్లు మార్పులు చేర్పులు చేయడంతో వైసీపీ ప్రభుత్వం రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులు గురిచేసిందని ఆయన తెలిపారు.ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రైతాంగ సమస్యలను 1బి అడంగల్ సమస్యలను పరిష్కరించి రైతుల న్యాయం చేయాలని ఆయన కోరారు.అర్జీని స్వీకరించన తహసీల్దార్ ఎక్కడైతే 1బి,ఆన్లైన్ సమస్య ఉన్నదో వాటిని విచారించి పరిష్కరిస్తామని అధికారులకు వెంటనే ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.రైతులు వీర సుబ్బారెడ్డి ఓబుల్ రెడ్డి వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

# కోడిగుడ్లపాడు అంగన్వాడి టీచర్ ఆత్మహత్యా యత్నం

మేజర్ న్యూస్: కాశినాయన మండలంలోని కోడిగుడ్లపాడు అంగన్వాడి కేంద్రం టీచర్ గా పనిచేస్తున్న గురుదేవి శుక్రవారం సిడిపిఓ వేధింపులు తట్టుకోలేక వాష్మాయల్ త్రాగి ఆత్మహత్యా ప్రయత్నం చేసిందని వారి కుటుంబ సభ్యులు బంధువులు తెలిపారు.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు బంధువులు వెంటనే పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా వైద్యులు పరిశీలించి మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ కు తరలింపు చేశారు. కుటుంబ సభ్యులు బంధువులు ఆందోళన చెందుతున్నారు.



# ఎలాంటి విఫత్తులనైనా ఎదుర్కొనేందుకు సంసిద్ధం !

## కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి

**కడప, మేజర్ న్యూస్:** దైనందిన జీవితంలో.. వాణిజ్య ప్రాంతాలు, పరిశ్రమలు, ఇంధన పైప్ లైన్, పలు రసాయనాలు, ఉత్పాదక కేంద్రాల్లో.. ఊహించని ఎలాంటి విఫత్కర ప్రమాదాలనైనా తక్షణమే ఛేదించేందుకు.. జిల్లా విఫత్తుల నిర్వహణ, ఫైర్ సిబ్బంది అన్ని రకాల భద్రతా ప్రమాణాలను పటిస్తూ.. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఎల్లవేళలా అప్రమత్తంగా ఉన్నామని కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి పేర్కొన్నారు. 54 జాతీయ భద్రతా వారోత్సవాల సందర్భంగా.. శుక్రవారం కడప నగర శివారు ప్రాంతం బలిజపల్లి పరిధిలోని హెచ్.పి.సి.ఎల్. (హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్) కు సంబంధించిన విడిపిఎల్ (విజయవాడ - ధర్మపురీ పైప్ లైన్) చైనేజ్ పైప్ లైన్ - 391వద్ద నిర్వహించిన ఈ.ఆర్.డి.ఎం.పి. ఆఫ్ సెట్ మాక్ డ్రిల్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. డ్యామేజ్, లీకేజీ సమయంలో.. ఎలాంటి భద్రతా చర్యలు చేపట్టాలి అన్న విషయంపై జిల్లా విఫత్తుల నిర్వహణ శాఖ, ఎస్.డి.ఆర్.ఎఫ్., హెచ్.పి.సి.ఎల్. సేఫ్టీ ఆఫీసర్ అధికారుల పర్యవేక్షణలో ఈ మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి హాజరై.. ఫ్యూయల్ లీకేజీ అక్కడ ప్రమాద విఫత్కర పరిస్థితులను.. ఎస్.డి.ఆర్.ఎఫ్., జిల్లా ఫైర్ సేఫ్టీ సిబ్బంది, రెస్క్యూ టీమ్ బలగాలు ఛేదించగలిగిన అంశాలు, సహాయక, పునరావాస చర్యల ప్రత్యక్ష ప్రయోగాల్లో పాల్గొన్నారు. అనంతరం కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్‌రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో విఫత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన ముందస్తు చర్యలను, మాక్ ఎక్స్‌పర్‌మెంట్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశ్యం తోనే.. కలెక్టర్ వారి ఆదే శాల మేరకు.. ఆఫ్ సైట్ ప్రయోగాన్ని ఒక ఎస్.ఓ.పి. ప్రకారం నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో ఇలాంటి మాక్ డ్రిల్ మొట్టమొదటగా నివహించి విజయవంతం చేయడం అభినందనీయం అన్నారు. పెట్రోలు, డీజిల్ ఉత్పాదక, సరఫరా, ఫిల్లింగ్ ప్రాంతాల్లో జరిగే ప్రాంతాల్లో.. అనుకోని పరిస్థితుల్లో ఎదురయ్యే ప్రమాదాలను జిల్లా విఫత్తుల స్పందన, అగ్నిమాపక బృందాలు నియంత్రించలేని పరిస్థితుల్లో.. ఎస్.డి.ఆర్.ఎఫ్. సహకారం ఎలా తీసుకోవాలి ? అతి తక్కువ సమయంలో వారి సహాయక చర్యలు ఎలా పొందగలం అన్న విషయాలను, గత అనుభవాలను వివరిస్తూ.. ప్రతి ఒక్కరూ ప్రమాదాలు, విఫత్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో సూచించారు. డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఫ్యాక్టరీస్ కృష్ణమూర్తి మాట్లాడుతూ.. ఎస్.డి.ఆర్.ఎఫ్. బలగాలు, 108, 104 మెడికల్ సిబ్బంది చేపట్టిన ఈ మాక్ డ్రిల్ ప్రదర్శన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ఫిల్లింగ్, సరఫరా పైప్ లైన్ పరిసర ప్రాంతాలు, సంబంధిత పరిశ్రమల్లో సిబ్బందికి, యాజమాన్యానికి, కార్మికులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ప్రమాద ఘటనలో నివారణోపాయాలకు ఉపయోగించే పరికరాల పరిశీలన, ప్రమాద కారకాలను గుర్తించే డిటెక్టర్ టీమ్ తనికీల ప్రక్రియలను ఎస్.డి.ఆర్.ఎఫ్. సేఫ్టీ అధికారులు అత్యంత ప్రావీణ్యతతో చేపట్టడం జరిగింది. ఇంధనం (డీజిల్) లీకేజీలను గుర్తించే పద్ధతులను ఉపయోగించడం, లీకేజీ, ఫైర్, భయాందోళన కారణంగా అస్వస్థతకు గురైన పలువురిని.. సమీపంలోని బలిజపల్లిలో ఏర్పాటు చేసిన




ఎమర్జెన్సీ మెడికల్ క్యాంపుకు, జీజీహెచ్ క్యాజువాలిటీకి అంబులెన్స్ వాహనాల ద్వారా తరలించడం, ప్రభావిత ప్రాంతాన్నంతా డీ కంటామినేట్ చేయడం, డీజిల్ పైప్ లైన్ లీకేజీలను గుర్తించి వెంటనే ఎలా నిరోధించడం, అక్కడ జరిగిన జరిగిన సంఘటన పట్ల భయాందోళన, దుష్ప్రచారం జరగకుండా.. ఐపీఆర్ శాఖ మీడియాను సమన్వయం చేయడం వంటి ప్రక్రియలు.. దాదాపు గంట 20 నిమిషాల పాటు నిర్వహించిన ఆఫ్ సెట్ మాక్ డ్రిల్ చూపరులకు గొప్ప అనుభూతిని ఇచ్చాయి. కార్యక్రమంలో.. హెచ్పిసీఎల్ కలకడ బూస్టర్ స్టేషన్ చీఫ్ స్టేషన్ మేనేజర్ ఎం శ్రీనివాసరావు, కడప డిప్యూటీ జెనెరల్ మేనేజర్ ఓబయ్య, మేనేజర్ పి. శ్రీకాంత్, సీనియర్ మేనేజర్లు జె. నాగార్జున రావు, గౌతమ్ కుమార్, హెచ్పి సీఎల్ అధికారులు ఎస్వీ సుబ్రహ్మణ్యం, నవీన్, మితిలేష్ కుమార్ అధికారులు, సిబ్బంది చక్కటి సమన్వయ సహకారాలతో ఆఫ్ సెట్ మాక్ డ్రిల్ చక్కగా నిర్వహించడం జరిగింది. ఏపీఎస్పీడిసిఎల్ ఈఈ రమణ, హెచ్పిసిఎల్ డీజీఎం ఓబయ్య, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ సుధ, సమాచార పౌర సంబంధాల శాఖ పిఆర్వో రవికుమార్, జిల్లా అసిస్టెంట్ ఫైర్ అధికారి అన్వర్ బాషా, ఆఫ్ సెట్ మాక్ డ్రిల్ పర్యవేక్షకులు, ఆక్సిలరీ, కంబాట్, రెస్క్యూ, కమ్యూనికేషన్ టీమ్స్, కామాండ్ టీమ్స్, వైద్య సిబ్బంది, హెచ్ పిసిఎల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యా దీపం మూవీ నుంచి "అమ్మ వై జన్మనిచ్చావే సాంగ్ విడుదల



**పులివెందుల మేజర్‌న్యూస్ :** మహిళా దినోత్సవం సందర్భంగా విద్యా దీపం మూవీ నుంచి "అమ్మ వై జన్మనిచ్చావే" అనే సాంగ్‌ని గవర్నమెంట్ గర్ల్స్ డిగ్రీ కాలేజ్ స్టూడెంట్స్ వారి చేతుల మీద విడుదల చేయడం జరిగింది. ఈ పాట అందరి మనసుల్ని ఆకట్టుకుంటూ ముందుకు దూసుకెళ్లాలని కాలేజీ ప్రిన్సిపల్ శ్రీనివాస్, కాలేజీ లెక్చరర్ అయినటువంటి బాలనారాయణ, తోటి లెక్చరర్లు మరియు తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.విద్యా దీపం సెకండ్ హీరోయిన్ శ్రీపతి శ్రీనివాస్, విద్యార్థి మూవీ డైరెక్టర్ ఎస్కే, విద్యా దీపం మూవీ ఎడిటర్ కె.రవి పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులు



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని నగరిగుట్టలోని అక్సా మసీదులో ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందులో వైఎస్ఆర్సిపి రాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షులు ఓతూర్ రసూల్ మరియు జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లా పాల్గొన్ని మసీదు నిత్యవసర సమస్యలను పలువురు ముస్లిం సోదరులతో కనుగొన్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకుపోతామని వివరించారు. ఈ కార్యక్రమంలో చిన్న మస్తాను పెద్ద మస్తాను రఫీ అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ హైడ్రోజన్ ఇంధన సెల్ టెక్నాలజీలో అమూల్యమైన అవకాశాలు



**వేంపల్లె మేజర్ న్యూస్:** గ్రీన్ హైడ్రోజన్ ఇంధన సెల్ టెక్నాలజీలో విద్యార్థులకు అమూల్యమైన అవకాశాలు అందిస్తాయని ఆర్కే వ్యాలీ మాజీ డైరెక్టర్ భగవన్నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం గ్రీన్ హైడ్రోజన్ మరియు ఫ్యూయల్ సెల్స్ ను ఉపయోగించి విద్యుత్‌గా మార్చడంపై జాతీయ సెమినార్ ను నిర్వహించారు. ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో ఈ సెమినార్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్కే వ్యాలీ మాజీ డైరెక్టర్ భగవన్నారాయణ, ప్రస్తుత డైరెక్టర్ కుమారస్వామి గుప్తాలు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థిరమైన శక్తి అభివృద్ధిలో హైడ్రోజన్ ఇంధన కణాలు పోషించే ముఖ్యమైన పాత్రను హైలెట్ చేశారని చెప్పారు. ఈ రంగంలోని కంపెనీలు విద్యార్థులకు హైడ్రోజన్ ఇంధన సెల్ టెక్నాలజీలో ముందుకు సాగడానికి అమూల్యమైన అవకాశాలను అందిస్తాయని వారు నొక్కి చెప్పారు. అంతేకాకుండా పునరుత్పాదక కిందన ఉత్పత్తులకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు పర్యావరణ ప్రభావాలను తగ్గించడంలో కీలకమైన చొరవగా చేశారని తెలిపారు. మెటీరియల్ అండ్ మెటలర్జీ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ మహబూబ్ జిలాని గ్రీన్ హైడ్రోజన్ మరియు ఇంధన కణాల ప్రాముఖ్యతను పై ప్రసంగించారు. పరిశోధన మరియు అభివృద్ధికి సెమినార్ పాత్రను అద్భుతమైన అవకాశంగా చెప్పవచ్చునున్నారు. ఈ సెమినార్ లో గ్రీన్ హైడ్రోజన్ పై రెండు దృష్టితో కూడిన సెషన్‌లు ఉన్నాయని చెప్పారు. ఇన్స్టిట్యూషన్స్ లో డీన్ ఆఫ్ రీఛార్జ్ విభాగంలో ప్రొఫెసర్ భగవన్నారాయణ ముఖ్య వక్తగా ఉన్నారని తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి నిల్వ, రవాణా మరియు ఇంధన కణాల ద్వారా హైడ్రోజన్ ను విద్యుత్తుగా మార్చడం యొక్క వివిధ అంశాలను ఈ సెమినార్లో ఆయన చర్చించారు. ఆయన సెషన్ లో ప్రశ్నోత్తరాలతో ముగిసింది. అధ్యాపకుల నుండి వివిధ సందేహాలు మరియు ప్రశ్నలకు ఆయన నివేదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భగవన్నారాయణ శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి పి రవికుమార్, డీన్ ఆఫ్ అకాడమిక్స్ డి. రమేష్ కైలాస్, కన్వీనర్లు కోటేశ్వరి, హెచ్ ఓడిలు సౌజన్య, కార్తీక్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# మహిళ ఉపాధ్యాయులపై దాడి చేసిన పిజిటి ఉపాధ్యాయుడు

### పిజిటి ఉపాధ్యాయుడు గురున్నాథ్ రెడ్డి సస్పెండ్

### ఘర్షణపై మహిళా ఉపాధ్యాయురాలుతో చర్చించిన డిఇఓ



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక తలిశెట్టి శేషమ్మ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయులుపై అదే పాఠశాలలో పని చేస్తున్న పిజిటి ఉపాధ్యాయుడు గురున్నాథ్ రెడ్డి దాడి చేశాడు. ఈ మేరకు శుక్రవారం మహిళా ఉపాధ్యాయులు అందరూ కలిసి వేంపల్లె పోలీసు స్టేషన్ లో దాడి చేసిన పిజిటి ఉపాధ్యాయుడు గురున్నాథ్ రెడ్డిపై పిర్యాదు చేశారు. మహిళా ఉపాధ్యాయునులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. విధుల నిమిత్తం పాఠశాలకు వస్తున్న క్రమంలో పిజిటి ఉపాధ్యాయుడు గురున్నాథ్ రెడ్డి తన కారును వేగంగా నడుపుకొంటూ బాలికల పాఠశాల ఆవరణంలో మహిళా ఉపాధ్యాయునులను ఆనుకొని తన వాహనాన్ని నడపడంతో అ మహిళా ఉపాధ్యాయునులు గురున్నాథ్ రెడ్డిని ప్రశ్నించారు. దీంతో ఒక్కొరినొక్కరిపై దుర్భాషలాడు కున్నారు. అ తర్వాత గుర్నాథ్ రెడ్డి పాఠశాలలోని ఆఫీసులోకి వెళ్లి నాగాంజలీ అనే హిందీ ఉపాధ్యాయురాలిను కాలితో తనడడంతో పాటు క్రాఫ్ట్ ఉపాధ్యాయురాలు ప్రభావతిని గొంతు పట్టుకొని నెట్టడం జరిగిందని చెప్పారు. అలాగే ఫిజికల్ సైన్స్ సహాయ ఉపాధ్యాయురాలు సునీతను కూడ గుద్దడం తో పాటు అసభ్య పదజాలంతో తిట్టడం జరిగిందని పిర్యాదులో పేర్కొన్నారు. పాఠశాలలో జరిగిన ఘర్షణ పంచాయతీ వేంపల్లె పోలీస్ స్టేషన్‌కు చేరింది. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ కలిసి వేంపల్లె ఎస్ఐ రంగారావుకు గురున్నాథ్ రెడ్డి పై ఫిర్యాదు చేశారు. చట్ట ప్రకారం గుర్నాథరెడ్డిని శిక్షించాలని మహిళా ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. గతంలో కూడ ఇలాంటి ఘటనలు గురున్నాథ్ రెడ్డి ద్వారా జరిగినట్లు మహిళా ఉపాధ్యాయులు ఆరోపించారు. భద్రతా లేని పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులు పని చేయాలంటే భయంగా ఉందన్నారు. మహిళా ఉపాధ్యాయులుపై దాడి చేసి పిజిటి ఉపాధ్యాయుడు గురున్నాథ్ రెడ్డి పాఠశాల నుండి పరారైనాడు. ఈ సంఘటనపై పాఠశాల హెచ్ఎం ను వివరణ కోరగా తనకు విషయం తెలియదని, పాఠశాలకు వచ్చేలోపే ఘర్షణ జరుగుతుందని చెప్పింది. ఎవరూ తన మాట వినడం లేదని చెప్పింది.ఎవరు తనకు చెప్పకుండా పాఠశాల నుంచి పోలీస్ స్టేషన్ కు వెళ్లిపోయారని హెచ్ఎం చెప్పింది. గుర్నాథరెడ్డి కూడ సంతకం చేసి పాఠశాల నుండి ఎక్కడికో వెళ్లి పోయాడని చెప్పింది. ఘటన విషయం తెలుసుకున్న జిల్లా విద్యాశాఖ అధికారి షంషీద్దీన్, డిప్యూటీ డిఇఓ మీనాక్షిలు ఇరువురు కలిసి వేంపల్లెలోని పాఠశాలకు వచ్చి జరిగిన విషయంపై విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా పాఠశాల హెచ్ఎం నారాయణమ్మ, గురున్నాథ్ రెడ్డి చేసిన సంఘటనకు బాధ్యత వహించాల్సిన వారని నిర్ధారణ అయ్యిందని డిఇఓ తెలిపారు. హెచ్ఎం ప్రోత్సాహంతో గురు న్నాథ్ రెడ్డి తీవ్ర అనుచిత ప్రవర్త ప్రదర్శించినట్లు విచారణలో తెలిందని చెప్పారు.

**పిజిటి ఉపాధ్యాయుడు గురున్నాథ్ రెడ్డి సస్పెండ్**

క్రమ శిక్షణ చర్యలో భాగంగా జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో పని చేస్తున్న పిజిటి ఉపాధ్యాయుడైన గురున్నాథ్ రెడ్డిని సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి షంషీద్దీన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎపి సివిల్ సర్వీసెస్ రూల్స్ 1966 జీవో ప్రకారం నిబంధనలను ఉల్లంఘించడంతో గురున్నాథ్ రెడ్డిపై క్రమ శిక్షణ చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. గత కొద్ది కాలంగా బోధన పరంగా గురున్నాథ్ రెడ్డికి మహిళా ఉపాధ్యాయులైన సునీత, ప్రభావతి, నాగాంజలీలకు మనస్పర్థులు తలెత్తినాయి అన్నారు. అయితే అప్పుడప్పుడు ఇరువురు వాదులాట కోవడం జరిగేదని తెలిసింది అన్నారు. ఈ నేపథ్యంలో మహిళ ఉపాధ్యాయునులపై గురున్నాథ్ రెడ్డి దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఘర్షణకు కారణమైన వారు ఎవరైనా సరే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దాల్సిన ఉపాధ్యాయులు ఏవరైతే ఉన్నారో అ ఉపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయులుపై దాడి చేయడం అనేది మంచి పద్ధతి కాదని అన్నారు. అందులో మహిళా ఉపాధ్యాయులుపైన దాడి చేయడం అనేది హర్షించదగ్గ విషయం కాదని హెచ్చరించారు. పాఠశాల హెచ్ఎం కూడ అందరిని కలుపుకొని వెళ్లాలని అయితే హెచ్ఎం పట్టించుకోకపోవడం చూస్తుంటే పాఠశాలలో హెచ్ఎంకు కలుపు కొని పోయే తనం లేదని స్పష్టంగా కనిపిస్తున్నదని చెప్పారు. ఉపాధ్యాయుల మధ్య చిన్న చిన్న మనస్పర్థలు ఉంటే వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత హెచ్ఎంపై ఉందని చెప్పారు. కాని పరిస్థితి వేరే విధంగా ఉండడంతో ఘర్షణకు కారణమైన వారిపైన కూడ చర్యలు తీసుకొంటామని చెప్పారు. అలాగే ఇంక కొంత మంది ఉపాధ్యాయుల మధ్య ఉపాధ్యాయులను దూషించడం గాని అసభ్య పదజాలంతో మాట్లాడడం గాని జరిగితే సహించడం అనేది జరగదని హెచ్చరించారు. ఇంకోసారి దీనికి సంబంధించిన వాటిపై పిర్యాదులు వస్తే వెంటనే వారికి సొకజ్ నోటీసులు అనేది లేకుండా శాఖ పరమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. చట్ట ప్రకారం శిక్ష తప్పదనే దానికి గురున్నాథ్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు డిఇఓ చెప్పారు. అలాగే దాడి జరిగే సమయంలో హెచ్ఎం నారాయణమ్మ నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు అమెకు కూడ నోటిసు ఇవ్వాలని ఆర్ జెడి శ్యాముల్ కు నివేదిక పంపినట్లు తెలిపారు.

# సిడిపిఓ వేధింపులకు గురై ఆత్మహత్య చేసుకున్న అంగన్వాడీ టీచర్

### -సిడిపిఓ ను వెంటనే సస్పెండ్ చేయాలి -టీచర్ గురుదేవుని పరామర్శించిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** కడప జిల్లా కాశినాయన మండలంలోని కోడిగుడ్లపాడు గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ గురుదేవినీ పోరుమామిళ్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు ఇన్చార్జి సిడిపిఓ వేధింపులకు గురి చేయగా ఆమె మానసికంగా కృంగిపోయి ఆ బాధను తట్టుకోలేక మానసికంగా ఆలోచించి వాస్మాలు తాగి ఆత్మహత్యకు పాల్పడడం జరిగిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భైరవ ప్రసాద్ పేర్కొన్నారు. పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడతో సిఐటియం జిల్లా ఉపాధ్యక్షులు భైరవప్రసాద్ , సిఐటియు నాయకులు, మహిళా సంఘం నాయకులు పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ భైరవ ప్రసాద్ మాట్లాడుతూ పోరుమామిళ్ల ఐసిడిఎస్ ప్రాజెక్టులో సూపర్వైజర్ గా లక్ష్మీదేవి పని చేస్తూ మూడు సంవత్సరాల క్రితం సిడిపిఓగా బాధ్యతలు చేపట్టారు. సూపర్వైజర్ గా ఉండి సిడిపిఓగా వచ్చిన లక్ష్మీదేవి అంగన్వాడీ టీచర్లను ప్రతి ఒక్కరిని వేధింపులు గురి చేస్తూ తమ కబంధహస్తాల్లో ఉంచుకొని భయభ్రాంతులను గురి చేస్తున్నారని ఆమెపై మండిపడ్డారు. ఈరోజు చూస్తే ఎవరైతే గురుదేవి అనే అంగన్వాడీ టీచర్ ను నాడు నేడు పనులలో కమీషన్లు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయడం, ఇవ్వకపోతే మానసికంగా టీచర్ గా నువ్వు ఆ పని చేయలేదు ఈ పని చేయలేదనీ భయాందోళనకు గురి చేశారని ఆయన తెలిపారు. ఇప్పటికే నాడు నేడు పనులు కాసినాయన మండలం మొత్తం తన కబంద హస్తాల ఉంచుకొని లక్షలాది రూపాయలు కమిషన్ ద్వారా ఆమె తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఇంకుడు గుంతలలో ఆమె కాంట్రాక్టర్ అవతారం ఎత్తి డబ్బంతా స్వాహా చేసిందని వారన్నారు. నాడు- నేడు క్రింద అంగన్వాడి భవనములు కాశినాయన మండలంలో 10 భవనాల మంజూరు అయితే ఒక్క భవనానికి ప్రభుత్వం 14 లక్షలు గ్రాంట్ మంజూరు చేస్తే ఈ 14 లక్షల్లో లోలోపల అంగన్వాడీ టీచర్లను ఇబ్బంది పెడుతూ, అంగన్వాడి టీచర్లను వారి పనులు మీద తప్పులు చూపిస్తూఏదో ఒక తప్పును పెద్దదిగా చూపిస్తూ పనుల్లో డబ్బులు లాగడం సిడిపిఓకు పరిపాటి అయిందన్నారు. అంగన్వాడి సెంటర్లలో ఒక కిట్టు విలువ వెయ్యి రూపాయల నుంచి 1500 రూపాయలు అవుతుందని వారు అన్నారు. కిట్లను సెంటర్లకు సరిగా సరఫరా చేయడం లేదన్నారు. కొన్ని సెంటర్లుల్లో అనివార్య కారణాలవల్ల ఆరోగ్యం సరిగా లేనప్పుడు నెలలతరబడి స్కూల్ కు రాకపోతే, పై అధికారులకు తెలిపి ఉద్యోగం నుండి తొలగించాలి కానీ వారితో లాలూచీ పడి 10000/- నుండి 20000/- డబ్బులు తీసుకోవడం దుర్మార్గమన్నారు. వెంటనే కలెక్టర్ గారు పిడి గారు సిడిపిఓ పైన లోతుగా సర్వే చేపించి ఆమెను వెంటనే సస్పెండ్ చేయాలని, అలాగే తీసుకున్న డబ్బును కూడా రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిడిపిఓ కార్యాలయం రోడ్డుకు దగ్గరగా ఉండాలి కానీ రోడ్డుకి అర కిలోమీటర్ దూరంలో గృహాల మధ్య ఏ విధంగా పెడ్తారో ఒకసారి ఆలోచించమని కలెక్టర్ కు విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించి పోరుమామిళ్ల ప్రాజెక్టు అంగన్వాడీ టీచర్లకు న్యాయం చేయాలని, గురుదేవి లాంటి టీచర్లను న్యాయం చేయాలని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు శ్రీనివాసులు, రవి, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి షేక్ గౌసియా బేగం, కమిటీ సభ్యులు ఓబులమ్మ, ఎల్లమ్మ, సానే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను పరామర్శించిన మాజీ మంత్రి డియల్



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రివర్యులు సీనియర్ రాజకీయ నాయకులు డాక్టర్ డి ఎల్ రవీంద్రారెడ్డి శుక్రవారం నాడు బ్రహ్మంగారిమఠం పర్యటించారు మొదటగా ఆయన ముఖ్య అనుచరుడు సీనియర్ రాజకీయ నాయకులు ఎస్ఆర్ శ్రీనివాసులురెడ్డి నివాసానికి చేరుకొని ఇటీవల కాలంలో వారి మామ రామలక్ష్మి రెడ్డి అనారోగ్యానికి గురికాగా ఆయన పరామర్శించి ఆరోగ్య పరిస్థితి వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం భాకరాపేటకు చెందిన ప్రముఖ జ్యోతిష్య పండితులు సుబ్బరాయ శర్మ నూతన గృహప్రవేశం చేయగా వారి ఇంటికి చేరుకుని వారితో ఆత్మీయంగా గడిపారు అనంతరం డాక్టర్ డిఎల్ రవీంద్రారెడ్డి,ఆయన అనుచరులు యస్ ఆర్ శ్రీనివాసుల రెడ్డి,ముడమాల పొలిరెడ్డి ని సుబ్బరాయ శర్మ కుటుంబ సభ్యులు శాలువతో సత్కరించారు విరి వెంట ఆయా అనుచరులు శ్రీరాములు,బోలా శ్రీను,పురుషోత్తం రెడ్డి, గురవయ్య, సురేంద్ర, చలపతి తదితరులు ఉన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలి



**అట్లూరు, మేజర్‌న్యూస్:** మహిళలు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ ప్రతి రంగంలో తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు అంతర్జాతీయ మహి ళా దినోత్సవం సందర్భంగా నేడు బద్వేల్ నియోజకవర్గ టిడిపి నాయకుడు మంచూరి సూర్యనారాయణ రెడ్డి బద్వేల్ నియోజకవర్గం లోని మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో పోటీపడాలన్నారు తమ కలలను సాకారం చేసుకునేందుకు వీలుగా అహర్నిశలు కష్టపడి పనిచేయాలన్నారు నేటి సమాజంలో చాలామంది మహిళలు జీవితంలో ఎన్నో రకాలుగా వివక్షతను ఎదుర్కొంటూ అవరోధాలను అధిగమిస్తూ ఉన్నత స్థాయికి చేరుకున్నారని మహిళలు తలచుకుంటే ఏదైనా సాధించగలరు అని నిరూపిస్తూ ప్రతిరంగంలో కూడా బాధ్యతాయుతంగా సమర్ధవంతంగా నిర్వర్తిస్తున్నారు డాక్టర్లుగా శాస్త్రవేత్తలుగా ఇంజనీర్లుగా, లాయర్లుగా పోలీస్ అధికారులుగా విద్యావేత్తలుగా తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ దేశాభివృద్ధికి తోడ్పడుతున్నారని పేర్కొన్నారు బద్వేల్ నియోజకవర్గం లోని మహిళలు వారు ఎంచుకున్న రంగాలలో ధైర్యంగా ముందడుగు వేయాలని పేర్కొన్నారు

# జనసేన ఆవిర్భావ సభకు తరలి రండి

### పార్లమెంటు జనసేన సమన్వయకర్త తాతంశెట్టి నాగేంద్ర



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** కమలాపురం జనసేన పి ఓ సి, వేణురెడ్డి ఆధ్వర్యంలో కడప పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వ యకర్త తాతంశెట్టి నాగేంద్ర, జనసేన జిల్లా కో-ఆర్డినేటర్ శ్రీ సుంకర శ్రీనివాస్ ముఖ్య అతిథిలుగా కమలాపురం జనసేన సమన్వయ సమా వేశం పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసి కార్యకర్తలకు చలో పిఠా పురం జనసేన ఆవిర్భావ సభ గురించి దిశ నిర్దేశం చేశారు అనంతరం చలో పిఠాపురం పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా తాతం శెట్టి నాగేంద్ర మాట్లాడుతూ కమలాపురం నియోజకవర్గం కార్యవర్గం తో పాటు అందరిని పిఠాపురం ఆహ్వానిస్తూ అందరం సమైక్యంగా బాధ్యతలు పంచుకుని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేద్దామని పిలుపు నిచ్చారు ప్రయాణ ఏర్పాట్లకు జిల్లా జనసేన పార్టీ అండగా ఉంటుం దని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మైదుకూరు ఇంచార్జ్, పండిట్ మల్హోత్రా సీనియర్ నాయకులు గడేకుల రమణ, పంద్రా రంజిత్ కుమార్,రామ్ సిద్దు అబ్బన్న గారి రాజగోపాల్, పత్తి విస్సు, బోరెడ్డి నాగేంద్ర, పసుపులేటి శ్రీనివాసులు, డా" రెడ్డిప్రసాద్, మొట్టిమేర లంక్కి రామ్, అర్జున్ రాయల్, రవితేజ, దాదాపీర్ గౌస్ లాజం, చాన్, శ్రీను, గంగాధర్, జయప్రసాద్, పవన్ కుమార్, కిరణ్, జనసేన అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### ప్రతి గ్రామంలో మద్యం ఏరులై పారుతుంది - ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శి గౌసియా బేగం




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల లోని అంబేద్కర్ భవనంలో భారత ప్రజాతంత్ర ఐద్వా సంఘం (మహిళా సంఘం) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జెండా ఎగరేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శి షేక్ గౌసియాభేగం మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం కన్నులపండుగా జరుపుకోవడం చాలా సంతోషకరమని ఆమె అన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు ఆటో నుంచి విమానం వరకు డ్రైవర్లుగా పనిచేస్తూ అన్ని రంగాల్లో భావి భారత పౌరురాలుగా రాణించడం గొప్ప విషయం అన్నారు. అంగనవాడి టీచర్లగా ఆశ వర్కర్లు, డాక్టర్లు, ఏఎన్ఎం లు గా ప్రతి ప్రభుత్వ సంస్థల్లో మహిళలు ఎక్కువగా పనిచేయడం జరుగుతుందని, మహిళలకు మరింత శాతం ప్రాధాన్యత ఇవ్వాలని వారన్నారు. ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు మరింత చైతన్యం అయి అందరికీ ఆదర్శంగా నిలబడాలని వారన్నారు. అయితే మహిళలు పైన ఇంకా ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నారని వారన్నారు. ఈరోజు హత్యలు అత్యాచారాలు మానభంగాలు తగ్గడం లేదు అన్నారు. మన రాష్ట్రంలో ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని మహిళల పై మానభంగాలు, కిడ్నాప్‌లు జరగకుండా కూటమి ప్రభుత్వం చూడాలన్నారు. కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రాందీ షాపులు విరివిరిగా వెలిసాయని, ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా ఉన్నాయని, మద్యం ఏరులై పారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సంఘం మండల నాయకులు ఓబులమ్మ వెంకటలక్ష్మి విజయమ్మ జయమ్మ,నాగమణి వెంకటలక్ష్మి ఎల్లమ్మ వెంకటలక్ష్మిమహిళా సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేయర్ ,ఎమ్మెల్యే ఆధిపత్య పోరులో కుంటుపడుతున్న కడప నగరాభివృద్ధి

### సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకట శివ



**కడప సిటీ, మేజర్‌న్యూస్ :** తొమ్మిది నెలల కూటమి ప్రభుత్వ పాలనలో, ఎమ్మెల్యే మేయర్ ఆధిపత్య పోరులో కడప నగరాభివృద్ధి కుంటుపడిందని సిపిఐ నగర కార్యదర్శి యన్.వెంకట శివ విమర్శించారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో నగర నాలుగు జోన్ ల భాద్యుల సమావేశం సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు సావ%శీ%త్ సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వెంకట శివ మాట్లాడుతూ నగరాభివృద్ధి పెండింగ్ పనులను పరిపూర్తి చేయడంలో ప్రజా ప్రతినిధుల,నాయకుల, అధికారుల, కాంట్రాక్టర్ల చిత్తశుద్ధి కరువైందన్నారు. 15 వ ఆర్థిక సంస్థ నిధులతో ప్రతిపాదించిన నగరాభివృద్ధి పనులు, గత ప్రభుత్వంలో ప్రారంభించబడిన పనులు నత్త నడకన సాగుతుండటం, చాలా పనులు ప్రారంభమే కాకపోవడం దారుణమన్నారు. కడప నగరంలో ఏదేచ్ఛగా అడుగడుగునా ప్రోటోకాల్ సమస్య ఎదురై ఆధిపత్య పోరులో సంబంధిత అధికారులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీర్ఘకాలిక సమస్యలుగా ఉన్న త్రాగునీటి శాశ్వత సమస్య, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, బుగ్గ వంక బ్యూటిఫికేషన్ తదితర అభివృద్ధి పనులను నిధుల లేమితో పాలక ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయన్నారు. కడప నగరంలో, శివారు ప్రాంతాల్లో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రభుత్వ స్థలాలు ఏదేచ్ఛగా అన్యాక్రాంతమవుతున్నాయన్నారు. ఎమ్మెల్యే ఇంటికి కూతవేటు దూరంలో ప్రభుత్వ స్థలాన్ని చదును చేసి కబ్జా చేయాలని చూసిన వారిపై ఎటువంటి చర్యలు లేవన్నారు. కలెక్టరేట్ ఎదురుగా కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమి పొజిషన్లో అక్రమార్కులు ఉన్నప్పటికీ కేవలం బోర్డుపెట్టి రెవెన్యూ అధికారులు చేతులు దులుపుకున్నారని విమర్శించారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం త్వరలో కడప కార్పొరేషన్ కార్యాలయం వద్ద సిపిఐ ఆందోళన చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీ మేరకు ఇళ్ల స్థలాల అర్జీలు స్వీకరించాలని, విచారించి అర్హుల జాబితాను రూపొందించాలని, ఇళ్ల స్థలాలు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని మరో మారు ఆందోళన చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నగర సిపిఐ జోన్ ల నాయకులు మల్లికార్జున,బ్రహ్మం,శంకర్ నాయక్, మునయ్యా,నాగరాజు, నరసింహారావు, పకీరప్ప, అరుణ్,చంద్ర తదితరులు పాల్గొన్నారు.